ప్రజాశక్తి

శుక్రవారం 21 ఏప్రిల్ 2023 8 పేజీలు

ఎన్‌టిఆర్ కృష్ణా



భవానీపురంలో ఎలక్ట్రిక్ బైక్‌ను పరిశీలిస్తున్న మంత్రి రామచంద్రారెడ్డి

నాణ్యమైన విద్యుత్ సరఫరానే లక్ష్యం

- మంత్రి పెద్దిరెడ్డి రామ చంద్రారెడ్డి
- ఇండోర్ సబ్‌స్టేషన్లకు ప్రారంభోత్సవం

ప్రజాశక్తి-విజయవాడ : ప్రజలకు నాణ్యమైన విద్యుత్‌ను నిరంతరం సరఫరా చేయాలన్నదే ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర ఇంధన, భూగర్భ గనులు, అటవీ శాఖ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి అన్నారు. విజయవాడ సెంట్రల్ నియోజకపరిధిలోని శ్రీనగర్‌కాలనీ, మధురానగర్, ముత్యాలంపాడులలో 32/11 కెవి ఇండోర్ సబ్ స్టేషన్, ఉడా కాలనీలో 33/11 కెవి సబ్ స్టేషన్‌లను గురువారం రాష్ట్ర ఇంధన, భూగర్భ గనులు, అటవీ శాఖ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి రామచంద్రా రెడ్డి మాట్లాడుతూ గతంలో ఎన్నడు లేని విధంగా విద్యుత్ రంగంలో సంస్కరణలను తీసుకువచ్చి పగడ్బందీ ప్రణాళికతో వినియోగదారులకు కోతలు లేకుండా విద్యుత్ సరఫరా చేస్తున్నామన్నారు. విద్యుత్ రంగంలో ఎదురయ్యే సమస్యలను పరిష్కరించేందుకు సబ్ స్టేషన్ వారిగా కమిటీలను ఏర్పాటు చేస్తున్నామన్నారు. ప్రస్తుత (మిగతా 6లో)

ఏదీ జలకళ ?

రైతులకు అందని పథకం ✽బోర్లు వేయరు...మోటార్లు పెట్టరు...విద్యుత్ కనెక్షన్ ఇవ్వరు...

ప్రజాశక్తి - గన్నవరం : రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న జలకళ పథకం గన్నవరం, ఉంగుటూరు, బాపులపాడు మండలాల్లో అనేక మంది రైతులకు అందకుండా పోయింది. మెట్ట ప్రాంతంలో సాగు భూములకు నీరందించేందుకు ఉద్దేశించిన ఈ పథకం ఆర్భాటపు తంతుగా మిగిలింది. రెండున్నరేళ్ల క్రితం బోర్ల ఏర్పాటుకు కార్యాచరణ చేపట్టినా ఫలితం లేకుండా పోయింది. గ్రామాల వారీగా అర్హులైన రైతుల నుంచి దరఖాస్తులు స్వీకరించి, పరిపాలనాపరమైన అనుమతులు జారీ చేశారు. కానీ ఏ మండలంలోనూ అనుకున్న లక్ష్యం మేరకు బోర్లు తవ్వలేదు సరికదా, తవ్విన బోర్లలో మూడొంతు వాటికి నేటికీ విద్యుత్తు సరఫరా ఇవ్వలేదు. రైతులు విద్యుత్ శాఖ అధికారుల చుట్టూ తిరుగుతూ అష్టకష్టాలు పడుతున్నారు. విద్యుత్ సరఫరా ఇస్తే నీరు పెట్టుకుని పంటలు పండించుకుందామని ఆశించిన రైతులకు నిరాశే మిగిలింది.

నెరవేరని లక్ష్యం

మెట్ట ప్రాంతంలో కనిష్టంగా రెండున్నర, గరిష్టంగా ఐదెకరాల పొలం ఉండి, ఇప్పటి వరకు ఆ భూముల్లో ఎలాంటి వ్యవసాయ బోరు లేని రైతులు జలకళ పథకానికి అర్హులుగా నిర్ణయించారు. గ్రామ సచివాలయంలో తగిన ధృవపత్రాలతో దరఖాస్తు చేసుకుంటే, క్షేత్ర పరిశీలన, భూగర్భ జల నిపుణులు సర్వే అనంతరం డ్వామా ఆధ్వర్యంలో అనుమతులు మంజూరు చేసి, ఆ తర్వాత ఎంపిక చేసిన గుత్తేదారు ద్వారా బోరు డ్రిల్లింగ్ చేయించి, తదుపరి విద్యుత్తు, మోటారు సౌకర్యం కల్పిస్తామనేది ప్రభుత్వం చెప్పిన మాట. కానీ మూడు మండలాల పరిధిలో ఇప్పటి వరకు 37 బోర్లు తవ్వగా, వాటిల్లో పది శాతం బోర్లకు కూడా విద్యుత్తు సౌకర్యం ఇవ్వలేదు. ప్రభుత్వ లక్ష్యం నీరుగారి పోతుందని రైతులు ఆవేదన వ్యక్తం (మిగతా 6లో)

ఖర్చు పెట్టుకున్నా లేదంటా

బోరు వేయడంతోపాటు దానికి విద్యుత్తు సౌకర్యం కల్పించే బాధ్యత కూడా ప్రభుత్వమే తీసుకుంటుందని మొదట్లో ప్రకటించారు. తర్వాత రూ.2 లక్షలలోపు ఖర్చయ్యే వాటికి మాత్రమే ప్రభుత్వం నిధులిస్తుందని, అంచనాలు దాటితే ఆ మొత్తం లబ్ధిదారుడే భరించాలనే ఆదేశాలు జారీ అయ్యాయి. దీంతో ఖర్చు భారమైనా పెట్టుకుందామని రైతులు ముందుకు వచ్చారు. కానీ ఆ మాటలు మౌలికంగానే చెప్పారని, ఉత్తర్వులు రూపంలో రాలేదంటూ సిపిడిసిఎల్ అధికారులు చెప్పడంతో రైతులు డీలా పడ్డారు. ఆ తర్వాత విద్యుత్తు ఖర్చు మొత్తం లబ్ధిదారులే భరించుకోవాలని ఆదేశాలు వచ్చాయనే ప్రచారం జరిగింది. రైతులు దీనికి కూడా సిద్ధపడినా, సరైన మార్గదర్శకాలు లేకపోవడం, వ్యవసాయ విద్యుత్తు కనెక్షన్ల కోసం దరఖాస్తు చేసుకునే సైట్‌ను మూసివేయడంతో మరోసారి లబ్ధిదారులకు మొండి చెయ్యే మిగిలింది.

టిడిపిలో స్టిక్కర్ల లొల్లి

✽ఎంపి నానికి బదులు చిన్నీ ఫొటో ✽హాట్ టాపిక్‌గా కేశినేని సోదరుల వ్యవహారం

ప్రజాశక్తి - విజయవాడ ప్రతినిధి

టిడిపి జాతీయ అధ్యక్షుడు, ప్రతిపక్ష నేత నారా చంద్రబాబు నాయుడు పర్యటన అనంతరం కూడా ఎన్టీఆర్ జిల్లా నేతల మధ్య ఆధిపత్య పోరు, గ్రూపు రాజకీయాలు సమసిపోలేదు. నేతలంతా ఏకతాటిపైకి వచ్చిన సూచనలు కనిపించడంలేదు. వీరి మధ్య గ్రూపుల పోరుకు నిదర్శనంగా తాజాగా మరో అంశం తెరపైకి వచ్చింది. అధికారపక్షం వైసిపికి పోటీగా స్థానికుల గృహాలకు తెలుగుదేశం పార్టీ శ్రేణులు అతికిస్తున్న స్టిక్కర్లు ఆ పార్టీలో మరోసారి లొల్లికి దారితీసింది. అధికారికంగా టిడిపి శ్రేణులు అంటిస్తున్న స్టిక్కర్‌లో విజయవాడ సిట్టింగ్ ఎంపి కేశినేని నాని ఫొటోకు బదులుగా ఆయన సోదరుడు కేశినేని చిన్నీ ఫొటో వేయడం ఆ పార్టీ శ్రేణుల్లో హాట్ టాపిక్‌గా మారింది. టిడిపి అధి నాయకత్వం అనుమతుల్లేనిదే ఫొటోలు మార్పులతో కూడిన స్టిక్కర్లు తయారు చేయడం కానీ, వాటిని అతికించడం కానీ జరగదని చర్చించుకుంటున్నారు. దీంతో మరోసారి కేశినేని సోదరుల మధ్య విభేదాలు తెరపైకి వచ్చాయని చర్చ సాగుతోంది. అనధికారికంగా 2024 ఎన్నికల ప్రచారం ప్రారంభమైంది. అందులో భాగంగా అధికారంలో ఉన్న వైసిపి... "మా నమ్మకం నువ్వే జగన్", "జగనన్నే మా భవిష్యత్తు" కార్యక్రమాలకు శ్రీకారం చుట్టింది. దీనిలో భాగంగా ఆ పార్టీ ఎంఎల్‌ఎలు, ఎంఎల్‌సిలు, పార్టీ నేతలు "మా నమ్మకం నువ్వే జగన్' స్టిక్కర్లను ఇళ్ల గోడలకు అతికిస్తున్న విషయం తెలిసిందే. దీనికి పోటీగా ప్రధాన ప్రతిపక్షం నేతలు, కార్యకర్తలు టిడిపి స్టిక్కర్లు అంటిస్తున్నారు. "సైకో పోవాలి...సైకిల్ రావాలి", "మళ్లీ చంద్రబాబు ముఖ్యమంత్రి అవ్వాలి" వంటి స్లోగన్‌లతో కూడిన స్టిక్కర్లను టిడిపి నేతలు అంటిస్తున్నారు. అయితే ఎన్టీఆర్ జిల్లాలో అంటించే టిడిపి స్టిక్కర్లపై టిడిపి ఎంపి కేశినేని ఫొటో లేకపోవడం ప్రాధాన్యతను సంతరించుకుంది. ఎంపికి బదులు ఆయన సోదరుడు కేశినేని చిన్నీ ఫొటోతోపాటు టిడిపి వ్యవస్థాపకులు ఎన్టీఆర్, ఆ పార్టీ అధినేత చంద్రబాబు, రాష్ట్ర అధ్యక్షుడు కె.అచ్చన్నాయుడు, నారా లోకేష్ ఫొటోలను ముద్రించారు. దీనిపైన ఆ పార్టీ శ్రేణుల్లో భిన్న స్వరాలు వినిపిస్తున్నాయి. వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో విజయవాడ ఎంపి సీటుకు టిడిపి అభ్యర్థిగా కేశినేని చిన్నీని ప్రకటించే అవకాశం ఉందని చర్చించుకుంటున్నారు. సిట్టింగ్ ఎంపి కేశినేని నానికి ఇప్పటికే రెండు పర్యాయాలు టిడిపి అవకాశం ఇచ్చిందని, మూడోసారి ఇవ్వడానికి నారా లోకేష్, చంద్రబాబు అంగీకరించడం లేదని చర్చించుకుంటున్నారు. చిన్నీకి ఎంపిగాను, నానికి విజయవాడ పశ్చిమ లేదా మైలవరం టికెట్ ఇచ్చే అవకాశం ఉందని చర్చించుకుంటున్నారు.

బుడమేరు వంతెన వద్ద అల్లూరి సీతారామరాజు విగ్రహానికి పూలమాల వేసి ప్రచార భేరిని ప్రారంభించిన సిపిఎం, సిపిఐ నాయకులు

వార్త 4లో

బిజెపి పాలనలో ప్రజలపై భారాలు : ప్రచార భేరిలో సిపిఎం, సిపిఐ నేతలు

రిటైనింగ్ వాల్ మూడో దశ పనులు వేగవంతం : కలెక్టర్

ప్రజాశక్తి - విజయవాడ : కృష్ణలంక సమీపంలోని కృష్ణానది పరీవాహక ప్రాంతంలో రూ.123 కోట్లతో నిర్మిస్తున్న రిటైనింగ్ వాల్ మూడో దశ నిర్మాణ పనులను వేగవంతం చేసి ఆగస్టు మాసాంతానికి పనులు పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ డిల్లీరావు అధికారులను ఆదేశించారు. దీని నిర్మాణ పనుల ప్రగతిపై గురువారం కలెక్టర్ డిల్లీరావు, నగరపాలక సంస్థ కమిసనర్ స్వప్నల్ దినకర్ పుడ్కర్, సబ్ కలెక్టర్ అదితి సింగ్ గూగుల్ కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ కాన్ఫరెన్స్‌లో కలెక్టర్ మాట్లాడుతూ మొదటి, రెండో దశ నిర్మాణ పనులు పూర్తి చేయడంతో గత ఏడాది దాదాపు 5 లక్షల క్యూసెకుల వరద నీరు దిగువకు విడుదల చేసినప్పటికి లోతట్టు ప్రాంత ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు కలగలేదన్నారు. కనకదుర్గమ్మ వారధి నుండి పద్మావతి ఘాట్ మధ్య కృష్ణానది తీరంలో 1.05 కిలో మీటర్లు పొడవున రూ.129.51 కోట్లతో చేపట్టిన మూడో దశ రిటైనింగ్ వాల్ నిర్మాణాన్ని వేగవంతం చేయాలన్నారు.

దీనిని పూర్తి చేయడం ద్వారా కృష్ణలంకలోని రణదీవ్ నగర్, గౌతమినగర్, నెహ్రూ నగర్, ద్వారకా నగర్‌లో నివసిస్తున్న 30 వేల మంది జనాభాకు వరద ముంపు నుండి రక్షణ కలుగుతుందని కలెక్టర్ అన్నారు. ఈ కార్యక్రమంలో ఇరిగేషన్ ఎస్ఇ ఎస్ తిరుమలరావు, ఇఇ కృష్ణారావు, తహశీల్దారు వెన్నెల శ్రీను పాల్గొన్నారు.



23న వైద్య శిబిరం

ప్రజాశక్తి-జగ్గయ్యపేట : గాయత్రీ బ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో ఈనెల 23 వ తేదీన వైద్య శిబిరం పట్టణంలోని గాయత్రి కల్యాణ మండపంలో నిర్వహిస్తున్నట్లు బ్రాహ్మణ సంఘ అధ్యక్షులు కలవకొలను వీరాంజనేయ శర్మ (వామన) తెలిపారు. వైద్య శిబిరం నిర్వహణ వివరాలను ప్రభుత్వ విప్ జగ్గయ్యపేట శాసనసభ్యులు సామినేని ఉదయభాను కలసి వివరించి ఆహ్వానాన్ని అందించారు. ఈనెల 23వ తేదీ ఉదయం 6 గంటల నుంచి 10 గంటల వరకు ఈ వైద్య శిబిరం నిర్వహిస్తామని, ప్రతి నెల ఆఖరి ఆదివారం పట్టణంలోని గాయత్రి కళ్యాణ మండపంలో ఈ వైద్య శిబిరం నిర్వహణ జరుగుతుందని తెలిపారు.

మజ్జిగ పంపిణీ

ప్రజాశక్తి-జగ్గయ్యపేట : కృష్ణా జిల్లా అర్య వైశ్య యువజన సంఘ సమాఖ్య సేవా కమిటి ఆధ్వర్యంలో గత 56 రోజులుగా నిర్వహించబడుతున్న చలివేంద్రంలో వద్ద బుధవారం జగ్గయ్యపేట అర్య వైశ్య సంఘం కోశాధికారి, ఐరన్ మార్చట్ అసోసియేషన్ నేత కొప్పు సుధాకర్ జన్మదినం సందర్భంగా 100 లీటర్ల మజ్జిగ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమాన్ని దాత కొప్పుసుధాకర్ చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కృష్ణా జిల్లా అర్య వైశ్య యువ జన సంఘ సమాఖ్య సేవా కమిటీ చైర్మన్ కాకరపర్తి సోమేశ్వరరావు, ఎన్టీఆర్ జిల్లా శ్రీ వాసవి సేవా సమితి ప్రెసిడెంట్ పెనుగొండ రామకష్ణ, అర్య వైశ్య యువజన సంఘం నాయకులు గుండా మోహన్, రాయపూడి పాల్గొన్నారు.

మున్సిపల్ కమిషనర్ పర్యటన

ప్రజాశక్తి-నందిగామ : నందిగామ పరిధిలో గురువారం రోజున 19వ వార్డు అనాసాగరం డివిఆర్ కాలని నందు మున్సిపల్ కమిషనర్ డాక్టర్ ఎస్ .జయరాం పర్యటించారు. దోమల నివార ణకు చేపడుతున్న ప్రత్యేక పారిశుద్ధ్య కార్యక్రమం పరిశీలించారు. వెక్టార్ కంట్రోల్ విధానంలో దోమల నివారణకు చేపడుతున్న మురుగు నీరు నిలిచి వున్నా ప్రాంతాలలో చేపడుతున్న దోమల మందు పిచికారి బ్లీచింగ్, మలాతిన్ చల్లించడాన్ని పరిశీలించారు. దోమల లార్వ ప్రాథమిక దశలోనే ఆయిల్ బాల్స్ వేయించి అరికట్టాలని అని అన్నారు. ఈ సందర్భంగా వార్డులో మంచినీటి సరఫరా, వీధి దీపాల పనితీరు గురించి ప్రజలను అడిగి తెలుసుకున్నారు. మున్సిపల్ అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ ఫణి శ్రీనివాసరావు సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

ఆశీల పన్నుకు బహిరంగ వేలం

ప్రజాశక్తి -నందిగామ : నందిగామ పురపాలక సంఘం రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వుల మేరకు ఆశీల పన్ను విధించాలని తాజా ప్రకటన మేరకు నిబంధనల ప్రకారం పురపాలక సంఘం కార్యాలయంలో ఆశీలపన్ను వసూళ్ల పై బహిరంగ వేలం పాట కమిషనర్ జయరామ్ నిర్వహించారు. నలుగురు పాటదారులు ధరావత్తు సొమ్ము చెల్లించి ప్రభుత్వం విధించిన షరతులతో పాటలో పాల్గొన్నారు. పాటదారుడు షేక్.కరిముల్లా మార్కెట్ లో ఆశీల వసూలు పాట 3 లక్షల 96 వేలు, పాత కూరగాయల బజార్, రైతు బజార్ ప్రాంతంలో ఆశీల వసూళ్లకు మరో వేలంపాట ద్వారా రూ. లక్షా 50 వేలు పాట రెండు పాట చేజిక్కించుకున్నాడు.

డ్రోన్ సర్వే ప్రారంభం

ప్రజాశక్తి-పెనుగంచిప్రోలు : ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రవేశ పెట్టిన భూ హక్కు.. భూ రక్ష.. పథకంలో భాగంగా సర్వే ఆఫ్ ఇండియా రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న డ్రోన్ సర్వే కార్యక్రమాన్ని గ్రామ సర్పంచ్ వేల్పుల పద్మకుమా గురువారం లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి ఈ భూముల రీ సర్వే కార్యక్రమాన్ని చేపట్టడం రైతులకు ఎంతో ఉపయోగకరమైనదని అన్నారు. ఈ కార్యక్రమంలో డ్రోన్ పైలట్ అనిల్, గ్రామపంచాయతీ కార్యదర్శి గొర్రెపాటి శ్యాం కుమార్, వైఎస్ఆర్సిపి సీనియర్ నేత వేల్పుల రవికుమార్ పాల్గొన్నారు.

సేవా తత్పరతకు రంజాన్ నిదర్శనం

- ఇఫ్తార్ విందులో సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు సిహెచ్.బాబురావు

ప్రజాశక్తి-అజిత్‌సింగ్‌నగర్ : రంజాన్ మాసం సందర్భంగా అజిత్ సింగ్ నగర్ పరిధిలో గల 58వ డివిజన్లో మక్కా మసీద్ లో గురువారం సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు సిహెచ్ బాబురావు, సిపిఎం సిటీ కార్యదర్శి భూపతి రమణారావు, సిపిఎం నగర కార్యవర్గ సభ్యులు దుర్గారావు, ఎస్కే నిజాముద్దీన్, ముస్లిం సోదరులతో ఇఫ్తార్ విందులో పాల్గొన్నారు. ఈ సందర్భంగా సిహెచ్ బాబురావు మాట్లాడుతూ రంజాన్ మాసం సమాజంలోని పవిత్రత, సేవ, సాంప్రదాయం కట్టుబాట్లుకి నిదర్శనమని అన్నారు. హిందూ ముస్లిం భాయి భాయి, అని మతసామరస్యం, లౌకిక రాజ్యాంగాన్ని, కాపాడుకుందాం అని అన్నారు. అనంతరం ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందులో పాల్గొని ముస్లిం సోదరులతో కలిసి విందు చేశారు. ఈ కార్యక్రమంలో చింతల్ శ్రీనివాస్, ప్రెసిడెంట్ శివ, స్థానిక నాయకులు ఎస్.కె రసూల్.. పిఎస్ఎన్ మూర్తి, పి. నాగిరెడ్డి, యూవ్వ దుర్గారావు.. ఆవాజ్ నాయకులు ఎస్.కె నాగూర్.. ఎస్కే హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.

కార్పొరేట్లకు మోదీ ప్రభుత్వం ఊడిగం

ప్రజాశక్తి-నందిగామ: కేంద్రంలో ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ ప్రభుత్వం కార్పొరేట్ శక్తులకు ఊడిగం చేస్తున్నారని కాంగ్రెస్ పార్టీ ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షులు బొర్రా కిరణ్ విమర్శించారు. గురువారం నందిగామ కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నందు జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈ నెల 24న విజయవాడలో నిర్వహించే జై భారత్ సత్యాగ్రహ బహిరంగ సభ "ఛలో విజయవాడ కు తరలిరావాలని కోరారు. సీనియర్ నాయకులు రేపాల మోహనరావు, మాజీ ఏఎంసీ ఛైర్మెన్ పాలేటి సతీష్ స్థానిక నాయకులతో కలసి ' జై భారత్ సత్యాగ్రహ పోస్టర్‌ను' ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మోదీ ప్రభుత్వం దేశంలోని ప్రభుత్వ సంస్థలను కార్పొరేట్లకు అమ్మేస్తూ వారికి ఊడిగం చేస్తోందన్నారు. పీసీసీ మెంబెర్లు రేపాల మోహనరావు, పాలేటి సతీష్, దేవరకొండ శ్రీనివాసరావు, చిట్లూరి ప్రభావతి పాల్గొన్నారు.

అంబేద్కర్, జగ్జీవన్‌రాం విగ్రహాల ఆవిష్కరణ

ప్రజాశక్తి-వత్సవాయి : సమసమాజ స్థాపనకు మహనీయులు చేసిన కృషి వెలకట్టలేమని జగ్గయపేట శాసనసభ్యులు సామినేని ఉదయభాను, ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మంద కృష్ణ మాదిగ అన్నారు. మండలంలోని చిట్యాల గ్రామంలో ఏర్పాటుచేసిన భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్, భారత ఉపప్రధాని బాబు జగ్జీవన్‌రాం విగ్రహాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అంబేద్కర్, జగజ్జీవరాం చూపిన మార్గంలో ప్రతిఒక్కరూ నడవాలని అన్నారు. భావితరాలకు భారత రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ గురించి వివరించాల్సిన బాధ్యత అందరిపై ఉందని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో మారేళ్ళ అమ్మిరెడ్డి సత్యనారాయణరెడ్డి ట్రస్ట్ అధ్యక్షులు మారేళ్ళ పుల్లారెడ్డి బ్రదర్స్, రాష్ట్ర సీనియర్ నాయకులు వేల్పుల రవికుమార్, ఎమ్మార్పీఎస్ రాష్ట్ర వికలాంగుల అధ్యక్షురాలు సుజాత, సర్పంచ్ జలా పెద్ద కోటేశ్వరరావు, జడ్పిటిసి యేసుపోగు దేవమణి, ఎంపీటీసీ కోదముల తేజశ్రీ, మండల పార్టీ అధ్యక్షుడు గాదేల రామారావు, తదితర ఎమ్మార్పీఎస్ నాయకులు పాల్గొన్నారు.

ఘనంగా చంద్రబాబు జన్మదిన వేడుకలు

విజయవాడరూరల్ మండలం నున్నలో...

కంచికచర్లలో..

ప్రజాశక్తి - విజయవాడరూరల్ : తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు చంద్రబాబు నాయుడు జాతి సంపద, సంపద సష్టించేవారని సంక్షేమం, అభివద్ధి చేయగలరని పలువురు పేర్కొన్నారు. విజయవాడ రూరల్ గ్రామాల్లో గురువారం ఆయన పుట్టినరోజు వేడుకలు ఘనంగా పార్టీ శ్రేణులు నిర్వహించారు. అభివద్ధి సంక్షేమ, సంపద సష్టి, పేదరిక నిర్మూల పేద వారి జీవితంలో వెలుగులు నింపడమే చంద్రబాబు లక్ష్యమని గొల్లపూడి లో జరిగిన కార్యక్రమం లో మాజీ మంత్రి దేవినేని ఉమా అన్నారు. రాయనపాడు, తాడేపల్లి, జక్కంపూడి, నైనవరం, రామవరప్పాడు, ప్రసాదంపాడు గ్రామాల్లో జరిగాయి. అదేవిదంగా నున్న గ్రామంలో రెండు సెంటర్ లలో తెలుగుదేశం అభిమానుల మధ్య కేక్ కటింగ్ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు.ఆయా కార్యక్రమంలో కలకోటి శ్రీనివాస్ రెడ్డి ,దండు సుబ్రహ్మణ్యం రాజు, గుంటక సుబ్బారెడ్డి, గంపా శ్రీనివాస్ యాదవ్ ,మాదు శివరాం ప్రసాద్, బొక్కినాల తిరుపతిరావు, ఆరేపల్లి సోములు, బేతపూడి ముత్తయ్య, ఏలేటి హనుమంత్ రెడ్డి, దేవులపల్లి మాధవరావు, తదితరులు పాల్గొన్నారు. **ప్రజాశక్తి-కంచికచర్ల :** కంచికచర్ల లో టిడిపి అధినేత మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు జన్మదిన వేడుకలు గురువారం ఘనంగా నిర్వహించారు. స్థానిక ఎన్టీఆర్ విగ్రహం వద్ద 73 కేజీల జన్మదిన కేక్ ను నందిగామ మాజీ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య కట్ చేశారు. గ్రామం లో జాతీయ రహదారిపై ర్యాలీ నిర్వహించారు.అనంతరం ఎన్టీఆర్, దేవినేని రమణ విగ్రహాలకు పూల మాలలు వేసి నివాళు లర్పించారు. ఈ కార్యక్రమంలో మండల టిడిపి అధ్యక్షుడు కోగంటి బాబు , మాజీ ఎంపిపి అల్లడి కోటేశ్వరరావు, మాజీ ఎంపిటిసి రొంపిచర్ల శ్యాం, షేక్ అల్లీపాషా, అన్నదాత రామకష్ణ, గుత్తా రత్నం, ఓంకార్, వేమా వెంకట్రావు, షేక్ షబ్బీర్, పరిటాల శివ కుమార్, గొర్రెపాటి ప్రభాకర్. తదితరులు పాల్గొన్నారు. మండలంలోని పరిటాల, కీసర, మొగులూరు, గని ఆత్కూరు, మున్నలూరు, గొట్టుముక్కల గ్రామాల్లో చంద్రబాబు జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. **ప్రజాశక్తి-జగ్గయ్యపేట :** పట్టణంలో తెలుగుదేశం పార్టీ జాతీయ కోశాధికారి శ్రీరామ్ రాజగోపాల్ ఆధ్వర్యంలో చంద్రబాబు నాయుడు పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు. మొదట శ్రీరాం రాజగోపాల్ నివాసం నుండి భారీ ర్యాలీతో ఎన్టీఆర్ సర్కిల్ వద్దకు చేరుకొని అక్కడ తెలుగుదేశంపార్టీ నాయకులతో కలిసి భారీ కేక్ కటింగ్ చేశారు. అనంతరం 29 వ వార్డ్ తెలుగుదేశం పార్టీ సభ్యుల ఆధ్వర్యంలో జగ్గయ్యపేట అయ్యప్ప నగర్ లో లిటిల్ ఏంజెల్ స్కూల్ ముందు ఏర్పాటుచేసిన కేక్ కటింగ్ మరియు విందు భోజనం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో నెట్టెం శివరాం, శ్రీరాం చిన్నబాబు, ముల్లంగి రామకష్ణారెడ్డి, నూకల కుమార్ రాజా, గట్టీడి దుర్గాప్రసాద్, మేక వెంకటేశ్వర్లు, కట్టా వెంకట నరసింహారావు, ఎలమంచిలి రాఘవ, మైనేని రాధాకష్ణ పాల్గొన్నారు. **ప్రజాశక్తి -నందిగామ :** నందిగామ పట్టణంలోని గాంధీ సెంటర్‌లో పట్టణ తెదేపా కౌన్సిలర్లు, మహిళ నేతలు, తెదేపా నేతలు, కార్యకర్తలు మరియు పార్టీ అభిమానులతో కలసి మాజీ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య కేక్ కట్ చేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు ఏచూరి రాము, ప్రధాన కార్యదర్శి కాసర్ల లక్ష్మీనారాయణ, టిడిపి నాయకులు యంట్రపల్లి శ్రీను, కొప్పాకుల శ్రీనివాసరావు, పంగా సతీష్ తదితరులు పాల్గొన్నారు. అలాగే మండలంలోని మనగచర్ల గ్రామ తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన వేడుకల్లో మండల అధ్యక్షులు వీరంకి వీరాస్వామి అతిథిగా పాల్గొన్నారు. గ్రామపంచాయతీ సర్పంచ్ నరసింహ, గ్రామ పార్టీ అధ్యక్షులు పెమ్మసాని అశోక్ తెలుగుదేశం పార్టీ గ్రామ నాయకులు కొల్లురు నాగేశ్వరరావు పాల్గొన్నారు. **ప్రజాశక్తి-మైలవరం :** మైలవరంలో స్థానిక ఎన్టీఆర్ విగ్రహం వద్ద చంద్రబాబు నాయుడు జన్మదిన వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీమంత్రి తెలుగు దేశం పార్టీ రాష్ట్ర నాయకులు దేవినేని ఉమామహేశ్వరావు కేక్ కట్ చేసి,మిఠాయి లు పంచిపెట్టారు. అనంతరం ముస్లిం సోదరులకు రంజాన్ తోఫా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో లంక లితీష్, దుర్గాప్రసాద్, జల్లి కష్ణ, తెలుగు యువత, ముస్లిం సోదర, సోదరీమణులు పాల్గొన్నారు. **ప్రజాశక్తి-వీరులపాడు :** మండంలోని జుజ్జురులో నిర్వహించిన వేడుకలలో పార్టీ నాయకులతో కలిసి మండల తెలుగు దేశం పార్టీ అధ్యక్షుడు కొండ్రగుంట శ్రీనివాస కుమార్ కేక్ కట్ చేశారు. అలాగే చౌటపల్లి, కొణతాలపల్లి, వెల్లంకి, పెద్దాపురం, అల్లూరు గ్రామాలలో చంద్రబాబు పుట్టిన రోజు వేడుకలను ఘనంగా నిర్వహించారు. **ప్రజాశక్తి -తిరువూరు :** టిడిపి తిరువూరు పట్టణకమిటీ, తెలుగు యువత ఆధ్వర్యంలో తిరువూరు ఫ్యాక్టరీ సెంటర్ లో నాయకులు, కార్య కర్తలు ఘనంగా నిర్వహించారు. కేక్ కట్ చేసి మిఠాయిలు పంపిణీ చేశారు. ముందుగా ఎన్టీఆర్ విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. ఈకార్యక్రమంలో నియోజకవర్గ ఇన్ ఛార్జ్ శావల దేవదత్తు, మాజీ ఎమ్మెల్యే నల్లగట్ల స్వామిదాస్, సీనియర్ నాయ కులు సుంకర కష్ణమోహన్ రావు, తా ళ్లూరి రామారావు, నాయకులు బొమ్మ సాని మహేష్, సింధు శ్రీనివాసరావు, హుస్సేన్, సురేంద్ర, మునియ్య, కిట్టు, బొల్లినేని నాగు, తదితరులు పాల్గొ న్నారు. అనంతరం అన్నా క్యాటీ పేరుతో అన్నదానం నిర్వహించారు. **ప్రజాశక్తి వత్సవాయి :** మండల కేంద్రమైన వత్సవాయిలో చంద్రబాబు నాయుడు జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ముందుగా టిడిపి నాయకులు కేక్ కట్ చేశారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు వడ్లమూడి రాంబాబు, మాజీ నీటి సంఘం అధ్యక్షులు పెద్ది రామారావు, కోటేశ్వరావు పాల్గొన్నారు.

తిరువూరులో...

జగ్గయ్యపేటలో...

వేసవిని ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉండాలి : కలెక్టర్

ప్రజాశక్తి కలక్టరేట్ (కృష్ణా) : రానున్న వేసవి తీవ్రతను దృష్టిలో పెట్టుకొని సమర్థవంతంగా ఎదుర్కొనేందుకు ఆయా శాఖాధికారులు తగిన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ పి. రాజాబాబు అధికారులను ఆదేశించారు. వేసవి తీవ్ర పరిణామాలపై తీసుకోవాల్సిన చర్యలపై గురువారం ఆయన తన చాంబర్ లో వివిధ శాఖల అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. వేసవి ఉపశమనానికి ఆయా శాఖలు తీసుకోవాల్సిన చర్యలను అధికారులకు వివరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వేసవి కాలం దృష్ట్యా రానున్న రెండు నెలలు ఎంతో కీలకమని, వేసవి ఉపశమన చర్యలు చేపట్టాలని కలెక్టర్ ఆదేశించారు. అత్యవసరమైతే తప్ప మధ్యాహ్నం 12 గం.ల నుంచి 3 గం.ల మధ్య ప్రజలను ఎండలో తిరగనివ్వకుండా అప్రమత్తం చేయాలన్నారు. ముఖ్యంగా బాలింతలు, గర్భిణీస్త్రీలు, పిల్లలు, వృద్ధులను బయట తిరగనివ్వకుండా గ్రామ, వార్డు సచివాలయాల ద్వారా ప్రజలకు అవగాహన కల్పించాలని డీఎల్డీఓకు సూచించారు. పనికి ఆహారం కింద పనిచేసే కూలీలకు తాగునీరు, మజ్జిగ, ఓఆర్ఎస్ ప్యాకెట్లను పంపిణీ చేయాలని, ఉదయాన్నే పనులను ప్రారంభించుకునేలా చర్యలు తీసుకోవాలని డ్వామా పీడీకి సుచించారు. ఎండ తీవ్రతకు గురికాకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలు, వడదెబ్బ లక్షణాలను ఏఎన్ఎంలు, ఆశా వర్కర్ల ద్వారా ప్రజలకు అవగాహన పరచేలా అవసరమైన చర్యలు తీసుకోవాలని వైద్యఆరోగ్య శాఖ అధికారులకు సూచించారు. పీహెచ్సీ, సీహెచ్సీలలో అవసరమైన మందులను ఉంచడంతో పాటు 24 గంటలు వైద్య సిబ్బంది అందుబాటులో ఉండేలా చూడాలని చెప్పారు. ఆసుపత్రుల్లో నిరంతరాయంగా విద్యుత్ సౌకర్యం కల్పించాలన్నారు. గతం తాలూకా డయేరియా కేసులు పునరావతం కాకుండా అనుమానాలున్న చోట నీటిని పరీక్షించి, నీటి కలుషిత నివారణా చర్యలు చేపట్టాలన్నారు. గత వేసవిలోని పరిస్థితులను దృష్టిలో పెట్టుకొని తాగునీటి సమస్య ఉన్న ప్రాంతాలను ముందుగానే గుర్తించి చెరువులను నింపడం,

మాట్లాడుతున్న కలెక్టర్ పి.రాజాబాబు

అవసరమైన చోట్ల ట్యాంకర్ల ద్వారా తాగునీటిని సరఫరా చేయడానికి తగిన చర్యలు తీసుకోవాలని చెప్తూ క్లోరినేషన్ తప్పని సరిగా చేయాలని చెప్పారు. ఈ సమావేశంలో డిఆర్వో ఎం. వెంకటేశ్వర్లు, గుడివాడ, ఉయ్యూరు రెవెన్యూ డివిజన్ల అధికారులు పి.పద్మావతి, ఎన్.విజయ్ కుమార్, డిఎంహెచ్ ఓ డా.జి.గీతాబాయి, డీపీఓ నాగేశ్వరనాయక్, ఆర్డబ్ల్యూఎస్ ఎస్ఈ సత్య నారాయణరాజు, డ్వామా పీడీ జివి. సూర్యనారాయణ, బందరు, పెడన, ఉయ్యూరు కమీషనర్లు తదితరులు పాల్గొన్నారు.

వేట నిషేధం అమలుకు సహకరించాలి : ఎఫ్డిఒ

ప్రజాశక్తి-అవనిగడ్డ : సముద్రంలో చేపల వేట నిషేధ కాలం 61 రోజులు వేటకు వెళ్లకుండా మత్స్యకారులు సహకరించాలని అవనిగడ్డ మత్స్యశాఖ అభివద్ధి అధికారి వానపల్లి సత్యనారాయణ సూచించారు. గురువారం అవనిగడ్డ ప్రాంతీయ మత్స్య అభివద్ధి కార్యాలయంలో నిర్వహించిన చేపల వేట నిషేధ చట్టం అమలుపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. సత్యనారాయణ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ సముద్రంలో మత్స్య సంపద వద్ధికి మత్స్యకారుల దీర్ఘకాలిక ఉపాధి కొరకే ఈ చట్టం తీసుకొచ్చిందని చెప్పారు. నిషేధ చట్టాన్ని అతిక్రమించిన వారిపై చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అర్హులైన మత్స్యకారులందరికి వైయస్సార్ మత్స్యకార భరోసా పథకం వర్తించేలా కషి చేస్తామని ఎఫ్డిఓ హామీ ఇచ్చారు. కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా మత్స్యకారుల సహకార సంఘం మాజీ ఉపాధ్యక్షుడు లకనం నాగాంజనేయులు మాట్లాడుతూ బ్యాంకు ఖాతాలను నేషనల్ పేమెంట్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా(ఎన్ పి సి ఐ) లింకు చేసుకోవాలని మత్స్యకారులను కోరారు. ఈ కార్యక్రమంలో మత్స్యకార సొసైటీ నాయకులు కర్రీ కష్ణమూర్తి. కోలా హరికష్ణలతోపాటు వివిధ గ్రామాల మత్స్యకార సహకార సంఘాల అధ్యక్షులు విలేజ్ ఫిషరీస్ అధికారులు పాల్గొన్నారు

29న నిరసనను జయప్రదం చేయాలి

ప్రజాశక్తి కలక్టరేట్ (కృష్ణా) : ఏపీ జెఎసి అమరావతి ఉద్యమ కార్య చరణ పిలుపు మేరకు దశల వారి పోరాటం లో భాగంగా ఈనెల 29 న గ్రామ వార్డు సచివాలయ ఉద్యోగుల సమస్యల పరిష్కారం కొరకు కలెక్టరేట్ ధర్నా చౌక్ లో నిరసన కార్యక్రమం చేపట్టినట్లు సిపిఎస్ ఉద్యోగ సంఘ కలక్టరేట్ అధ్యక్షులు తమ్మిరి శేఖర్ ప్రకటనలో తెలిపారు. ఉద్యోగులకు ఒకటవ తేదీనే జీతాలు, పెన్షన్లు చెల్లించాలని, 11వ పిఆర్సీ ప్రతిపాదించిన స్కేల్స్ బయటపెట్టాలని, పెండింగ్‌లో ఉన్న నాలుగు డిఏల అరియర్స్ చెల్లించాలని, పి ఆర్ సి అరియర్స్ చెల్లించాలని,12వ పే రివిజన్ కమీషన్ వెంటనే నియమించాలనే తదితర డిమాండ్లతో జరిగే ఈ నిరసన కార్యక్రమం లో గ్రామ,వార్డు, సచివాలయ ఉద్యోగులందరూ పాల్గొని విజయవంతం చేయాలని పిలుపు నిచ్చారు .

'పది' మూల్యాంకన కేంద్రం పరిశీలన

ప్రజాశక్తి కలక్టరేట్ (కృష్ణా) : పదవ తరగతి మూల్యాంకర కేంద్రాన్ని ఉమ్మడి జిల్లాల పరిశీలకులు మస్తానయ్య గురువారం పరిశీలించారు. బుధవారం నుండి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్రారంభమైన ఈ మూల్యాంకన ప్రక్రియ సుమారు ఎనిమిది రోజులు జరగనుంది. దీనిలో వివిధ హెూదాలలో సుమారు వెయ్యి మంది ఉద్యోగులు విధుల్లో పాల్గొంటున్నారు. అలాగే సుమారు 1,85,000 జవాబు పత్రాలు ఇక్కడ మూల్యాంకనం చేయనున్నారు. ఒక్కో ఉపాధ్యాయుడు రోజుకి 40 పేపర్లు మూల్యాంకనం చేసేలా ఇప్పటికే విద్యాశాఖ అధికారులు ప్రణాళికలు రూపొందించారు. ఉమ్మడి జిల్లాల అబ్జర్వర్గా నియమింపబడిన మస్తానయ్య మూల్యాంకర ప్రక్రియ కేంద్రాల్లోని పరిశీలించి జిల్లా

విద్యాశాఖ అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో మచిలీపట్నం డివిజన్ అధికారి యు వి సుబ్బారావు లు ఉన్నారు.

ఆర్‌బికెల్లో ధాన్యం అమ్ముకోవాలి : ఎంఎల్ఎ

ప్రజాశక్తి-అవనిగడ్డ : వరికుప్పలు నూర్చిన రైతులను గుర్తించి ధాన్యం అమ్ముకునే రైతుల నుండి 20వేల టన్నుల వరకు ధాన్యాన్ని కొనుగోలు చేయమని రాష్ట్ర ప్రభుత్వం ఉన్నతాధికారులకు ఆదేశాలు జారీ చేసినందున రైతులు తమ ధాన్యాన్ని ఆర్బికేల ద్వారా ఆన్లైన్లో ధాన్యాన్ని అమ్ముకోవాలని ఎమ్మెల్యే సింహాద్రి రమేష్ బాబు రైతులకు సూచించారు. గురువారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ రైతులు ధాన్యం అమ్ముకునే విషయంలో ప్రతిపక్ష టిడిపి నాయకులు వాళ్ళ ఉనికిని కాపాడుకోవడానికి దొంగ ధర్నాలు నిరసనలు చేస్తున్నారని, ప్రజలు రైతులు ఇటువంటి వాటిని నమ్మవద్దని ఎమ్మెల్యే తెలిపారు.

బిజెపి విధానాలు దేశానికి ప్రమాదకరం

కరపత్రాలు పంచుతున్న నాయకులు

ప్రజాశక్తి-గన్నవరం : బిజెపి విధానాల వల్ల దేశం ప్రమాదంలో పడిపోతుందని, దానిని ఓడించే వరకు వామపక్షాలు పోరాటం చేస్తాయని మల్లంపల్లి ఆంజనేయులు, కొండా వీరాస్వామి తెలిపారు. గురువారం రాజీవ్ కాలనీలో ఇంటింటా కరపత్రాలు పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ బిజెపి వల్ల కలుగుతున్న నష్టాలను ప్రజలకు అర్థమయ్యేలా వివరించారు. ఈనెల 23వ తేదీన గన్నవరం మూడు బొమ్మల సెంటర్లో జరుగుతున్న బహిరంగ సభలో పాల్గొని జయప్రదం చేయాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో పెయింటర్ వెంకటేశ్వరరావు, మల్లంపల్లి జయమ్మ, మిరప నాగేశ్వరరావుపాల్గొన్నారు.

కళ్యాణిని పరామర్శిస్తున్న టిడిపి నాయకులు

సాయి కల్యాణికి పరామర్శ

ప్రజాశక్తి-గన్నవరం (హను మాన్ జంక్షన్) : గన్నవరం దాడి ఘటన కేసులో అక్రమ అరెస్టుకు గురై కోర్టు బెయిల్ పొందిన అనంతరం జైలు నుంచి విడుదలైన తెలుగు మహిళ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, మూల్పూరి సాయికల్యాణిని గురువారం బాపులపాడు మండలం, హనుమాన్ జంక్షన్ లోని వారి నివాసంలో మచిలీపట్నం మాజీ పార్లమెంటు సభ్యులు, గన్నవరం నియోజకవర్గ టీడీపీ కోఆర్డినేటర్, కొనకళ్ల నారాయణ పరామర్శించి ధైర్యం చెప్పారు. పరామర్శించిన వారిలో బాపులపాడు మండల అధ్యక్షులు దయాల రాజేశ్వరరావు, మండల ప్రధాన కార్యదర్శి పుట్టా సురేష్, టీడీపీ రాష్ట్ర కార్యదర్శి మరియు గన్నవరం నియోజకవర్గ పరిశీలకులు, వద్రాణం హరిబాబు, టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి చిరుమామిళ్ల సూర్యం, మచిలీపట్నం పార్లమెంట్ నియోజకవర్గ అధికార ప్రతినిధి ఆళ్ల గోపాలకష్ణ, గన్నవరం నియోజకవర్గ కోఆర్డినేటర్ సభ్యులు బచ్చుల సుబ్రహ్మణ్యం(బోస్), తెలుగు రైతు రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి గుండపనేని ఉమావరప్రసాద్ ఉన్నారు.

జగనన్న ఇళ్ల నిర్మాణం వేగవంతం

- కృష్ణా కలెక్టర్ రాజాబాబు ఆదేశం

ప్రజాశక్తి కలక్టరేట్ (కష్ణా) : జిల్లాలో వై. ఎస్.ఆర్. జగనన్న ఇళ్ల నిర్మాణం వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ పి రాజాబాబు అధికారులను ఆదేశించారు. గురువారం జిల్లా కలెక్టర్ సంయుక్త కలెక్టర్ డాక్టర్ అపరాజితా సింగ్, డిఆర్ఓ ఎం. వెంకటేశ్వర్లు, జిల్లా అధికారులు, ఆర్డీవోలు, క్షేత్రస్థాయి అధికారులతో పేదలందరికీ ఇళ్లు,రీ సర్వే, జగనన్నకు చెబుదాం-స్పందన కార్యక్రమాలపై టెలి కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పునాది స్థాయి(బి. ఎల్) ఆపై స్థాయిల్లో ఉన్న 30వేల గహాల నిర్మాణం వేగవంతంగా పూర్తి చేయాలన్నారు. ఇందుకోసం రోజుకు 945 గహాలను దశల వారీ పూర్తి చేసే విధంగా లక్ష్యాలను నిర్దేశించు కోవాలన్నారు. జిల్లాలో గన్నవరం, ఉంగుటూరు, ఉయ్యూరు, చల్లపల్లి మండలాల్లో పురోగతి చాలా వెనుకబడి ఉందని తెలుపుతూ ఆ ప్రాంతాల్లో సంయుక్త కలెక్టర్, సంబంధిత ఆర్డీవోలు క్షేత్ర పర్యటనలు చేసి వాస్తవ విషయాలను తెలుసుకొని పురోగతి సాధించేందుకు తగిన చర్యలు తీసుకోవాలన్నారు. సంబంధిత ఆర్డీవోలు, ఎంపీడీవోలు, తహసీల్దారులు, గహ నిర్మాణ సంస్థఅధికారులు ప్రత్యేక శ్రద్ధ వహించి నిర్ణీత లక్ష్యాలను సాధించేందుకు కషి చేయాలన్నారు. గహాల నిర్మాణానికి అవసరమైన సిమెంటు ఇనుము, ఇసుక తదితర సామాగ్రి తో పాటు బ్యాంకుల ద్వారా ఆర్థిక సాయం అందించేందుకు అన్ని విధాల తోడ్పడా లన్నారు. జిల్లాలో రి సర్వే కార్యక్రమాన్ని ముమ్మరంగా చేపట్టాలన్నారు. జగనన్నకు చెబుదాం-స్పందన కార్యక్రమంలో పరిష్కరించిన ప్రజల అర్జీలు సంతప్తికరంగా ఉన్నాయా లేదా గమనించాలన్నారు. గడువు దాటి అర్జీలు పరిష్కారం కాకుండా ఉండడానికి వీలు లేదన్నారు. ఈ టెలికాన్ఫరెన్స్లో మున్సిపల్ కమిషనర్లు ఎంపీడీవోలు తహసిల్దార్లు పాల్గొన్నారు.

మజ్జిగ పంపిణీ

ప్రజాశక్తి-గన్నవరం : మమతల పందిరి తన సేవా కార్యక్రమం లో భాగంగా గురువారం మజ్జిగ పంపిణీని హనుమాన్ జంక్షన్ బస్టాండ్ ఎదురుగా సత్యనారాయణ స్వీట్స్ ముందు అమత వాహిని వ్యాన్ ద్వారా అందచేశారు. ఈ కార్యక్రమాన్ని డాక్టర్ యనమదల రమేష్ ప్రారంభించి మమతల పందిరి కుటుంబ సభ్యులను, అడ్మిన్ లంక రమేష్ ని కొనియాడారు. ఈ కార్యక్రమం లో వడ్డీల్లి లక్ష్మి కుమారి, చలసాని కుసుమ కుమారి, పరుచూరి రామకష్ణ,బొత్స శేఖర్ పాల్గొన్నారు.

మజ్జిగ పంపిణీ చేస్తున్న దృశ్యం

అనాథలకు అన్నదానం

ప్రజాశక్తి-అవనిగడ్డ : మాజీ ముఖ్యమంత్రి తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు పుట్టినరోజుని పురస్కరించు కొని అవనిగడ్డలోని అభయాంజనేయ స్వామి ఆలయం వద్ద అనాగలు యాచకులు వికలాంగుల కు అన్నదానం నిర్వహించారు. మాజీ సభాపతి మండలి బుద్ధ ప్రసాద్ చేతుల మీదుగా వీరికి అన్న ప్రసాదం అందజేశారు. మండల పార్టీ అధ్యక్షులు యాసం చిట్టిబాబు, కొల్లూరి వెంకటేశ్వరరావు, ఘంటసాల రాజమోహన్రావు, లుక్కా పిచ్చయ్య, దున్న రాజేష్, ఇమ్మానుయేల్, కొల్లూరి వాసు, పులిగడ్డ నాంచారయ్య పాల్గొన్నారు.

బిజెపి పాలనలో ప్రజలపై భారాలు

ప్రజాశక్తి-విజయవాడ

సిపిఎం, సిపిఐ ఆధ్వర్యంలో చేపట్టిన ప్రచారభేరి కార్యక్రమం ఆరో రోజు గురువారం స్థానిక బుడమేరు వంతెన వద్ద ప్రారంభమై గుణదల వరకు సాగింది. ఈ సందర్భంగా సిపిఎం, సిపిఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు సిహెచ్.బాబూరావు, జి.ఓబులేసు మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం ప్రజలపై భారాలు మోపుతుందన్నారు. మతోన్మాద, కార్పొరేట్ అనుకూల విధానాలను అమలు చేస్తూ దేశాన్ని తాకట్టుపెడుతున్న మోడీ ప్రభుత్వాన్ని గద్దె దించాలన్నారు. దేశాన్ని, ప్రజలను మోడీ ప్రభుత్వం పీల్చి పిప్పి చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం, సిపిఐ నేతలు దుర్గాభవాని, జి కోటేశ్వరరావు, కె శ్రీదేవి, బి రమణారావు, కె దుర్గారావు, కె సరోజ తదితరులు పాల్గొన్నారు. **ప్రజాశక్తి-తిరువూరు:** తిరువూరు మెయిన్ రోడ్డులో విస్తత ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సీపీఎం నాయకులు మేకల నాగేంద్రప్రసాద్, పంతంగి శ్రీనివాసరావు, మర్శకట్ల ప్రభాకరరావు, చప్పిడి సురేష్, ఆకుల రవి, ఎం.వెంకట్రావ్, కె.వి.రత్నం, సీపీఐ నాయకులు తూము కష్ణయ్య, కొత్తపల్లి సుందరరావు, నాగుల్ మీరా, ఉదయ్, ముత్తయ్య తదితరులు పాల్గొన్నారు. ఎ.కొండూరు మండలంలోని రామచంద్రాపురంలో జరిగిన ప్రచారభేరిలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మేకల నాగేంద్ర ప్రసాద్, సీపీఐ జిల్లా నాయకులు తూము కృష్ణయ్య, జట్టి వెంకటేశ్వరరావు, పానెం ఆనందరావు, లక్ష్మయ్య. ఎ.అమ్మిరెడ్డి, మేకల డేవిడ్, ఎస్‌కె కరీముల్లా, ఎస్.ఆనందరావు, షేక్ శ్రీను తదితరులు పాల్గొన్నారు. **ప్రజాశక్తి-వత్సవాయి:** మండలంలోని పోలంపల్లి గ్రామంలో ప్రచారభేరి పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి తమ్మినేని రమేష్, సిఐటియు మండల కార్యదర్శి బి.రాము, కంచర్ల కొండయ్య, రాయల వెంకటి, తమ్మినేని రాంబాబు, మాడుగులు జయరాజు, పెంట కోటేశ్వరావు, మల్లికార్జున్‌రావు తదితరులు పాల్గొన్నారు. **ప్రజాశక్తి-కంచికచర్ల:** స్థానిక గొట్టుముక్కల రోడ్డు, వసంత కాలని, హనుమాన్‌పేటలో ఇంటింటికీ తిరిగి కరపత్రాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కోట కళ్యాణ్, ఎస్ఎఫ్ఐ నాయకులు సోమేశ్వరరావు, సిఐటియు నాయకులు బెజ్జం భూషణం, జహీదా, బాషా తదితరులు పాల్గొన్నారు. **ప్రజాశక్తి-వన్‌టౌన్ :** 48, 50వ డివిజన్లలో సమావేశాలు నిర్వహించారు. ఈ నెల 26న నెహ్రూ బొమ్మసెంటర్లో సాయంత్రం ఆరు గంటలకు జరిగే బహిరంగ సభను జయప్రదం చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పశ్చిమ నగర కార్యదర్శి బి.సత్యబాబు, జిల్లా కమిటీ సభ్యులు ఎం.కమల, నగర కమిటీ సభ్యులు పి రాజు, నాయకులు కె లక్ష్మణ, సిహెచ్ దుర్గారావు, భారతి అప్పారావు తదితరులు పాల్గొన్నారు. **ప్రజాశక్తి-నందిగామ:** అనాసాగరం 1, 19, 20 వార్డుల్లో ఇంటింటికీ కరపత్రాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు సైదులు, నందిగామ కార్యదర్శి గోపాల్, గ్రామ నాయకులు కర్రి వెంకటేశ్వరావు, గోపీనాయక్, హస్సేను, శ్రీనివాసరావు పాల్గొన్నారు. **ప్రజాశక్తి-జగ్గయ్యపేట:** అనుమంచిపల్లి, తక్కెళ్లపాడు, అన్నవరం, బలుసుపాడు, రెడ్యానాయక్ తండా, బూదవాడ గ్రామాల్లో రైతులు, ఉపాధి హామీ కూలీలకు కరపత్రాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు కోటా కష్ణ, దంతాల వెంకటేశ్వర్లు, దాశరధి భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

గుండలలో మాట్లాడుతున్న బాబూరావు

తిరువూరులో...

కంచికచర్లలో...

వన్‌టౌన్‌లో...

నందిగామలో...

జగ్గయ్యపేటలో...

పెన్షనర్ల భిక్షాటన

ప్రజాశక్తి-విజయవాడ: ఇపిఎస్-95 పెన్షనర్లను మోసగిస్తున్న కేంద్రంలోని మోడీ-బిజెపి ప్రభుత్వ వైఖరిని నిరశిస్తూ పెన్షనర్లు విజయవాడ ఎంపి ఆఫీసు వద్ద నుంచి పోలీసు కంట్రోల్ రూమ్ వరకు గురువారం భిక్షాటన చేశారు. అంతకముందు తమ న్యాయమైన డిమాండ్స్‌ను కేంద్ర ప్రభుత్వం వద్దకు తీసుకెళ్లాలని కోరుతూ విజయవాడ ఎంపి కేశినేని శ్రీనివాస్ (నాని)కి ఆయన కార్యాలయంలో ఎపిఆర్‌పిఎ ఆధ్వర్యంలో పెన్షనర్లు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా అసోసియేషన్ రాష్ట్ర గౌరవాధ్యక్షులు పి.అజయ్‌కుమార్ మాట్లాడుతూ 2014 సెప్టెంబర్ ముందు రిటైర్డ్ అయిన వారికీ కూడా పెన్షన్ ఇవ్వాలని కోరారు. సుప్రీంకోర్టు తీర్పును అమలు చేయకుండా కేంద్రంలోని మోడీ ప్రభుత్వం పెన్షనర్లను మోసం చేస్తుందన్నారు. పెరుగుతున్న ధరలు, అవసరాలకనుగుణంగా కనీస పెన్షన్ రూ.9 వేలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ప్రతి ఆరు మాసాలకు ఒక సారి డి.ఎ ఇవ్వాలని కోరారు. ప్రతి పెన్షన్‌దారుడికి వైద్య సదుపాయం కల్పించాలన్నారు. న్యాయబద్ధమైన పెన్షన్‌ను మంజూరు చేయకపోతే ఆందోళనను ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు ఎంఎ శాస్త్రి, జిల్లా కార్యదర్శి పి.శ్రీనివాసరావు, జిల్లా కమిటీ సభ్యులు బిడిఆర్ రెడ్డి, నాయకులు ఆర్ కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

చలివేంద్రం ఏర్పాటు

ప్రజాశక్తి-తిరువూరు: తిరువూరు పూర్వ విద్యార్థుల సంఘం ఆధ్వర్యంలో స్థానిక చీరాల సెంటర్‌లో కూలింగ్ వాటర్ సౌకర్యంతో గురువా రం చలివేంద్రం ఏర్పాటు చేశారు. 2019వ సంవత్సరం నుండి అనేక సేవా కార్యక్రమాలు చేస్తూ, వరుసగా నాల్గో సంవత్సరం కూడా వేసవి కాలం ద ష్ట్యా ఈచాలివేంద్రాన్ని ఏర్పాటు చేసినట్లు పూర్వ విద్యార్థులు దుక్కిపాటి మురళీకృష్ణ, పరసా నెహ్రూజీ, చిత్తలూరి సోమశేఖర్, యలమంచిలి నాగమల్లేశ్వరావు, యండ్రాతి కిరణ్, గోదాస్వామి, నరేంద్ర, జవ్వాజి, శారదరావు తెలిపారు.

నిత్యావసర సరుకుల పంపిణీ

ప్రజాశక్తి-భవానీపురం : ది విజయవాడ గుంటూరు ప్యాకర్స్ అండ్ మూవర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ది కృష్ణా డిస్ట్రిక్ట్ లారీ ఓనర్స్ అసోసియేషన్ వారి సౌజన్యంతో 43వ డివిజన్ హెచ్.బి కాలనీలోని అసోసియేషన్ కార్యాలయంలో గురువారం నిత్యావసర సరుకులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో లారీ ఓనర్స్ అసోసియేషన్ మేనేజర్ వివి శివప్రసాద్, వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు పీవీకే ప్రసాద్, వైస్ ప్రెసిడెంట్ జె.సైదులు, బి శ్యాంబాబు, సెక్రటేరియట్ ఎస్.మహేశ్వరరావు, జాయింట్ సెక్రెటరీ టి కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

ముగిసిన అగ్నిమాపక వారోత్సవాలు

ప్రజాశక్తి-కంచికచర్ల: కంచికచర్ల అగ్నిమాపక దళం ఆధ్వర్యంలో ఈ నెల 14 నుంచి ప్రారంభమైన అగ్నిమాపక వారోత్సవాలు గురువారంతో ముగిశాయి. గురువారం చివరి రోజు ఫైర్ స్టేషన్ అధికారి కృష్ణమూర్తి, సిబ్బంది ఆధ్వర్యంలో స్థానిక అగ్నిమాపక కేంద్రం వద్ద ప్రజలకు డెమో ప్రదర్శన చేసి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో లీడింగ్ ఫైర్ మెన్ కృష్ణమూర్తి, లీడింగ్ ఫైర్ మెన్ కె.పవన్ కుమార్, బి.శ్రీను, ఎం.అశోక్, ఎస్‌కె తాజుద్దీన్, బి.సంజయ్‌వర్మ, జి.వెంకటనర్సయ్య, ఇ.కృష్ణారెడ్డి పాల్గొన్నారు.

ఆస్తి పన్ను చెల్లింపుదారులకు రాయితీ

ప్రజాశక్తి-విజయవాడ: ఆస్తి పన్ను చెల్లింపుదారులకు రాష్ట్ర ప్రభుత్వం కల్పించిన ఐదు శాతం రిబేటు సదుపాయాన్ని వినియోగించుకొని నిర్దేశించిన గడువులోగా పన్ను చెల్లించి నగరాభివృద్ధికి సహకరించాలని నగర కమిషనర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ పేర్కొన్నారు. ఈ మేరకు ఆయన గురువారం ఒక ప్రకటన విడుదల చేస్తూ... ఈ నెల 30వ తేదీలోపు ఖాళీ స్థలాలు, ఆస్తి పన్ను చెల్లించి రాయితీ పొందవచ్చని పేర్కొన్నారు.

2022-23లో పది శాతం వృద్ధి

కృష్ణామిల్క్ యూనియన్ అధ్యక్షులు ఆంజనేయులు

ప్రజాశక్తి - వన్‌టౌన్ : గడిచిన ఆర్థిక సంవత్సరంలో 2022-23లో సమితి ఆర్థిక టర్నోవర్ రూ.1100 కోట్లకు పైగా సాధించడం జరిగిందని, ఇది గత సంవత్సరంతో పోలిస్తే పది శాతం వృద్ధి సాధించినట్లని కృష్ణామిల్క్ యూనియన్ అధ్యక్షులు చలసాని ఆంజనేయులు తెలిపారు. గురువారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ గడిచిన ఆర్థిక సంవత్సరంలో లీటరుకు రూ.8 పాల సేకరణ ధర పెంచడంతో పాటు రూ.55 కోట్లు బోనస్‌ను మూడు విడతలుగా పాడి రైతులకు పంపిణీ చేయడం జరిగిందని తెలిపారు. పాడి రైతులకు అధిక ధర, బోనస్, వివిధ సంక్షేమ కార్యక్రమాల అనంతరం యూనియన్ రూ.37 కోట్లు నికర ఆదాయాన్ని నమోదు చేయటం జరిగిందని తెలిపారు. 2023-24 ఆర్థిక సంవత్సరంలో రూ.1250 కోట్లు టర్నోవర్ లక్ష్యంగా సమితి కృషి చేస్తుందని తెలిపారు. ఈ అభివృద్ధిలో భాగమైన ప్రతిఒక్కరికీ కృతజ్ఞతలు తెలిపారు.

కుందనాల భాస్కరరావు, అనిల్ వంశీ సేవలు మరువలేనివి

చలివేంద్రం ప్రారంభోత్సవంలో సిపిఎం ఎన్‌టిఆర్ జిల్లా కార్యదర్శి డి.వి.కృష్ణ

మజ్జిగ పంపిణీ చేస్తున్న డి.వి.కృష్ణ

ప్రజాశక్తి-భవానీపురం: సిపిఎం సీనియర్ నాయకులు కుందనాల భాస్కరరావు, కె.అనిల్ వంశీ జ్ఞాపకార్థం సిపిఎం 44వ డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో చెరువు సెంటర్ బిటిఆర్ భవనం వద్ద చలివేంద్రం, మజ్జిగ పంపిణీ కార్యక్రమం గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి డి.వి.కృష్ణ మాట్లాడుతూ కార్మికుల సమస్యల కోసం, భవానిపురం ప్రాంత అభివృద్ధి కోసం కృషి చేసిన కుందనాల భాస్కరరావు, అనిల్ వంశీ జ్ఞాపకార్థం కె.అంజిబాబు మిత్రబందం సహకారంతో చలివేంద్రం నిర్వహించడం అభినందనీయమన్నారు. నగరపాల సంస్థ ముఖ్యమైన అన్ని ప్రాంతాల్లో చలివేంద్రాలు వెంటనే ఏర్పాటు చేసి ప్రజల దాహార్తి తీర్చాలని విజ్ఞప్తి చేశారు. 50వ డివిజన్ కార్పొరేటర్ బోయి సత్యబాబు మాట్లాడుతూ స్వచ్ఛంద సంఘాలు, సామాజిక సంఘాలు, వ్యక్తులు వేసవికాలంలో చలివేంద్రాలు ఏర్పాటు చేసి సహాయపడుతుంటే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నీటి మీటర్లు పెట్టి నీళ్లతో వ్యాపారం చేయడం శోచనీయమన్నారు. తాగునీరు ప్రజలకు ఉచితంగా ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నగర అధ్యక్షులు జి.వెంకట్రావు, ఐద్వా నగర అధ్యక్షురాలు కె.శేషుమణి, అంజిబాబు, 44వ డివిజన్ సిపిఎం కార్యదర్శి ఆర్.మోహన్, ఎస్.సుబ్బారెడ్డి, సీపీఐ కార్యదర్శి ప్రసాద్‌రాజు పాల్గొన్నారు.

వీధికుక్కల దాడిలో ఒకరికి గాయాలు

ప్రజాశక్తి-వన్‌టౌన్

పశ్చిమ నియోజకవర్గంలోని టైలర్ పేటలో వీధి కుక్క దాడి చేయడం వల్ల ఎస్.కె.మస్తాన్ గురువారం గాయాల పాలయ్యాడు. ఈ విషయాన్ని బాధితుడు కార్పొరేటర్ బి.సత్యబాబు దృష్టికి తీసుకెళ్లాడు. నగరపాలక సంస్థ వీధి కుక్కల నియంత్రణకు తగిన విధంగా చర్యలు తీసుకోకపోవడం వలన వీధి కుక్కల సంఖ్య రోజురోజుకు పెరిగి ప్రజల ప్రాణాలకు ప్రమాదకరంగా మారుతున్నాయని సత్యబాబు అన్నారు. అధికారులకు పలుమార్లు తెలియజేసినా చర్యలు నామమాత్రమన్నారు. ఈ నెల జరిగే కౌన్సిల్ సమావేశంలో ఈ అంశాల్ని ప్రస్తావించడం జరుగుతుందని తెలిపారు.

గ్రావెల్ రోడ్డు పనులు ప్రారంభం

ప్రజాశక్తి-రెడ్డిగూడెం: మండల పరిధిలోని శ్రీరాంపురం, పేర్వంచ రోడ్డు నుండి ఊర చెరువు మీదుగా రేగాటివాగు వెళ్లే రోడ్డు అభివద్ధి కొరకు మరియు శ్రీరాంపురం రైతుల అవసరార్థం పంట పొలంలోకి వెళ్లేందుకు గ్రావెల్ రోడ్డు పనులకు జెడ్పీటీసీ సభ్యులు పాలంకి విజయ భాస్కర్‌రెడ్డి గురువారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు మద్దిరెడ్డి జమాలారెడ్డి, శ్రీరాంపురం సర్పంచ్ అట్లూరి శ్రీనివాస్‌రావు, ఎంపీటీసీ సభ్యులు గద్దల మారయ్య, తమత్క తిరుపతిరావు, మట్టా చిన్నబాయి, మట్టా తిరుపతిరావు, కిలారి సురేష్, మాజీ సర్పంచ్ రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

పలుచోట్ల చంద్రబాబు పుట్టినరోజు వేడుకలు

ప్రజాశక్తి-యంత్రాంగం

తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు 74వ పుట్టినరోజు వేడుకలను ఘనంగా నిర్వహించారు. పలుచోట్ల ఆ పార్టీ నాయకులు కేక్ కటింగ్‌చేశారు. కలెక్టరేట్ (కృష్ణా) : నారా చంద్రబాబు నాయుడు పుట్టినరోజు సందర్భంగా మచిలీపట్నం నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో పొలిట్ బ్యూరో సభ్యులు కొల్లు రవీంద్ర అధ్యక్షతన పలు సేవా కార్యక్రమాలు నిర్వహించారు. తొలుత స్థానిక నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో నాయకులు కార్యకర్తలు మధ్యన కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. 23వ డివిజన్ టిడిపి ఆధ్వర్యంలో ముస్తాఖాన్ పేట ఈద్గా దగ్గర పేద ముస్లిం మైనారిటీ ప్రజలకు రంజాన్ తోఫా పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. 27 వ డివిజన్ లో 250 మంది పేదలకు చీరల పంపిణీ చేశారు. అనంతరం స్థానిక కోనేరు సెంటర్‌లో కొల్లు ఫౌండేషన్ అధ్యర్యంలో కొల్లు ఫౌండేషన్ అధినేత్రి కొల్లు నీలిమ అధ్యక్షతన ప్రయాణికులకు ఉచిత మజ్జిగ పంపిణీ చేశారు. టిడిపి నగర వాణిజ్య విభాగం ఆధ్వర్యంలో గవర్నమెంట్ హాస్పిటల్‌లో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. అనంతరం 30,32వ డివిజన్ తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో చింతగుంట పాలెం ఎస్ టి కాలనీ లో అన్నదానం నిర్వహించారు. 35, 37 వ డివిజన్ల లో రాజుపేట షాదీఖానాలో రంజాన్ తోఫా పంపిణీ చేశారు. రాష్ట్ర కార్యదర్శి కొనకళ్ళ బుల్లయ్య, సీనియర్ నాయకులు గొర్రెపాటి గోపీచంద్, గోపు సత్యనారాయణ,ఇలియాస్ షా ష,పిప్పళ్ళ వెంకన్న,కార్పోరేటర్లు రాళ్ళ కొట్టు రాము,దింటకుర్తి సుధాకర్, మరకాని సమత కీర్తి, యశ్వంత్ వర్మ,డివిజన్ ఇంఛార్జి చింత చిన్ని,సుంకర చిన్ని ,సుంకర యేసు,బోయిన రాజు, వడ్లమూడి సుబ్బారావు, నారగాని కష్ణ, , అబ్దుల్ అజీమ్, షేక్ భాజాని, ఫిరోజ్,హసిమ్ బేగ్,సలీం, అమీర్, ఖదీర్,ఆరిఫ్, నాగ అయ్యప్ప, రాయన శివ,సుంకర శ్రీను, నిక్కు రాధాకృష్ణ, వాక భాస్కర్, గోపి, కొడాలి మోషే, సాంబశివరావు, క్లస్టర్, డివిజన్ ఇన్చార్జులు,నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు. **పమిడిముక్కల :** టిడిపి ఆధ్వర్యంలో మండల కేంద్రమైన పమిడిముక్కలలో టిడిపి పామర్రు నియోజకవర్గ ఇన్‌ఛార్జి వర్ల కుమార్ రాజా కేకు కట్ చేశారు. మండల టిడిపి నాయకులు రాజులపాటి శ్రీనివాసరావు, నాదెళ్ల సుబ్రహ్మణ్యం, మర్రివాడ గ్రామ సర్పంచ్ వంపుకడవల ఫ్రాన్సిస్, ఆలీ, కొల్లూరు, బాబ్జి, అబ్బాస్ ఆలీ, జి.శ్రీనివాసరావు, జక్కా శ్రీనివాసరావు, రాజేంద్రప్రసాద్, లింగమనేని బాబూరావు, కందిమల్ల సుబ్రహ్మణ్యం, ఏడుకొండలు, కొడాలి కోటేశ్వరావు, లక్ష్మీనారాయణ పాల్గొన్నారు. **గన్నవరం :** గన్నవరం టిడిపి అధ్యక్షులు జాస్తి శ్రీధర్‌రావు ఆధ్వర్యంలో పాత గన్నవరంలో పార్టీ శ్రేణులు ఘనంగా నిర్వహించారు. టిడిపి మాజీ ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ కేకు కట్‌చేశారు. టిడిపి రాష్ట్ర నాయకులు గుండపనేని ఉమావరప్రసాద్ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు పాల్గొన్నారు. **కోడూరు :** కోడూరు మండల టిడిపి ఆధ్వర్యంలో ప్రధాన సెంటర్లో కేక్ కట్ చేసి మిఠాయిలు పంచారు. మండల టిడిపి అధ్యక్షులు బండే శ్రీనివాసరావు, మాజీ బీసీ చైర్మన్ గుడిసేవ సూర్యనారాయణ, మాజీ డిసి వైస్ చైర్మన్ కాగిత

మచిలీపట్నంలో

ఉంగుటూరులో

పమిడిముక్కలలో

రామారావు, కోడూరు మండల తెలుగు యువత అధ్యక్షులు బడే గాంధీ, గ్రామ పార్టీ అధ్యక్షులు పూతబోయిన శ్రీనివాసరావు, సోషల్ మీడియా కన్వీనర్ వేములపల్లి రాజేష్, టిడిపి నాయకులు, అ ద్దం కి పాండురంగారావు, బొలిశెట్టి విట్టల్ రావు, కోరాకుల ప్రసాద్, చింతల రమేష్ , బడే పిచ్చయ్య, పుప్పాల పోతురాజు, కొప్పనాతి సత్యనారాయణ, బొడ్డు వెంకన్న ,బెల్లంకొండ కోటేశ్వరరావు, తోట రాంబాబు, బడే వెంకటరమణ, మల్లాది ప్రసాద్, కాగిత ప్రసాద్, కొండవీటి నాగేశ్వరరావు, వేములపల్లి శ్రీకృష్ణ, మేకా రమేష్, గోలి సాంబశివరావు, దావు చిన్నబాబు, అప్పికట్ల రవీంద్ర,గిరి టిడిపి కార్యకర్తలు పాల్గొన్నారు. **ఉంగుటూరు :** మండలంలోని ఇందుపల్లి, మాణికొండ, పెద్దఆవుటపల్లి, తేలప్రోలులో టిడిపి ఉంగుటూరు మండల అధ్యక్షులు డాక్టర్ ఆరుమళ్ళ వెంకట కృష్ణారెడ్డి కేకు కట్‌చేశారు. తేలప్రోలు గ్రామ కమిటీ ఆధ్వర్యంలో ప్రధాన కార్యదర్శి ఆళ్ళ హనోక్, రాష్ట్ర రైతు అధికార ప్రతినిధి కొండేటి ఏడు కొండలు, పార్లమెంటరీ కార్యదర్శి కొండేటి వెంకటేశ్వరరావు, రాష్ట్ర వాణిజ్య విభాగం ప్రధాన కార్యదర్శి కిరణ్, గాదిరెడ్డి. మోహన్ రెడ్డి, దుడ్ల కుమార్, నిమ్మకూరి మహేష్, గుడ్డేటి శ్యామ్, అలుగోజి నాగబాబు, సామిరెడ్డి రాము, చౌటపల్లి. రాజ్‌కుమార్, గుల్లిపల్లి సందీప్, లంక సత్య రాజు పాల్గొన్నారు. **తోట్లవల్లూరు :** తోట్లవల్లూరు మండలంలో టిడిపి మండలాధ్యక్షుడు వీరపనేని శివరాం ప్రసాద్ ఆధ్వర్యంలో గరికపర్రు గ్రామంలో గ్రామ టిడిపి ఆధ్వర్యంలో కేకు కటింగ్ జరిగింది. పామర్రు నియోజకవర్గ టిడిపి ఇన్చార్జి వర్ల కుమార్ రాజా కేకును కట్‌చేశారు. ఎంపీటీసీ నర్రా వెంకట అప్పారావు, మాజీ ఎంపీటీసీ వీరంకి వరహాలు రావు, గూడపాటి గిరిబాబు, మండలంలో వివిధ గ్రామాల నుంచి వచ్చిన టిడిపి అభిమానులు కార్యకర్తలు పాల్గొన్నారు. **గుడివాడ :** స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో మాజీ ఎమ్మెల్యే రావి వెంకటేశ్వరరావు కట్ చేసి పంపిణీ చేశారు. అనంతరం మజ్జీగ పంపిణీ చేశారు. శాంతి వృద్ధుల ఆశ్రమంలో వృద్ధులకు భోజనం ఏర్పాటుచేశారు. టిడిపి పట్టణ, రూరల్ మండలాల అధ్యక్షులు దింట్యాల రాంబాబు, వాసే మురళీ, తెలుగు యువత నియోజకవర్గ అధ్యక్షులు గొవాడ శివ, నాయకులు సర్పంచ్ కాకర్ల సురేష్, గోకవరపు సునీల్, యార్లగడ్డ సుధారాణి, గొర్ల శ్రీలక్ష్మీ, అసిలేటి నిర్మల, కంచర్ల సుధకార్, తదితరులు పాల్గొన్నారు. **ఘంటసాల :** కొడాలిలోని టిడిపి కార్యాలయంలో మార్కెట్ యార్డు మాజీ చైర్మన్ తుమ్మల జనార్ధనరావు కేక్ కట్ చేశారు. టీడీపీ మండల అధ్యక్షులు తుమ్మల చౌదరి బాబు మాట్లాడారు. జడ్పీ మాజీ వైస్ చైర్మన్ గొర్రెపాటి వెంకట రామకృష్ణ, ఘంటసాల ఉప సర్పంచ్ అయినపూడి భాను ప్రకాష్, మల్లంపల్లి సర్పంచ్ బెల్లంకొండ అమలేశ్వరరావు, మండల పార్టీ కార్యదర్శి పరిసే చలపతి, గ్రామ పార్టీ అధ్యక్షులు కంఠమనేని రాజగోపాలరావు, గుత్తికొండ వరప్రసాద్, పరుచూరి శ్రీనివాసరావు, మొవ్వ కోటేశ్వరరావు (బాచి), వీరంకి నాగరాజు, కంఠమనేని వెంకటేశ్వరరావు, అవనిగడ్డ నియోజకవర్గ ఎస్సి సెల్ అధ్యక్షులు దిరిశం వెంకట్రావు, కొమ్ము సుందరరావు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు. శ్రీకాకుళంలో ఎంపీటీసీ సభ్యులు తాడికొండ వెంకటేశ్వరరావు (చిన్న) ఆధ్వర్యంలో జరిగాయి. గ్రామ పార్టీ అధ్యక్షులు దాసం రామకృష్ణ, మేక శ్రీనివాసరావు, మత్తి శ్రీను, జీళ్ళ శ్రీను, కృపారావు, కొడాలి డేవిడ్, దుర్గ నాని, చంటి పాల్గొన్నారు. **మొవ్వ :** మొవ్వ మండలం కూచిపూడిలో పార్టీ సీనియర్ నాయకులు తాతినేని చిన్నపూర్ణ కేకు కట్ చేసి పంపిణీ చేశారు. మండల టిడిపి అధ్యక్షులు రామలింగేశ్వరరావు ఆధ్వర్యంలో జిల్లా ఉపాధ్యక్షుడు నన్నపనేని వీరేంద్ర,పెడసనగల్లు ఎంపిటిసి సభ్యుడు మట్ట శివ నందిని ,రాజులపాటి మస్తాన్,యార్లగడ్డ శ్రీను, బత్తిన శ్రీను,తాతా నాని,రాజశేఖర్, తులసీదాస్, దేవినేని రమేష్, టిడిపి జిల్లా ఉపాధ్యక్షులు పెదపూడి ఆనంద్ పాల్గొన్నారు. అవనిగడ్డ : స్థానిక టిడిపి కార్యాలయం వద్ద మాజీ సభాపతి మండలి బుద్ధ ప్రసాద్ కేకును కట్ చేశారు. టిడిపి జిల్లా అధికార ప్రతినిధి కొల్లూరి వెంకటేశ్వరరావు, మండల పార్టీ అధ్యక్షులు యాసం చిట్టిబాబు, ప్రధాన కార్యదర్శి కర్ర సుధాకర్, నియోజకవర్గం తెలుగు మహిళా అధ్యక్షురాలు బండే కనకదుర్గ, విశ్వనాథపల్లి పాప, జిల్లా కార్యదర్శి బచ్చు రఘునాథ్, ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు మాచవరపు ఆదినారాయణ, మండలి రామ్మోహనరావు, యలవర్తి చిన్న, మెగావత్ గోపి, కంచర్ల ఆనంద్, ఘంటసాల రాజ మోహనరావు, బర్మా శ్రీనివాసరావు, మండలి శేష పాల్గొన్నారు.

కలెక్టర్ రాజబాబుకు జ్ఞాపిక అందజేస్తున్న నాయకులు

కలెక్టర్‌ను కలిసిన ఎస్‌సి, ఎస్‌టి ఉద్యోగ సంఘం నాయకులు

ప్రజాశక్తి-కలెక్టరేట్ (కృష్ణా)

జిల్లా కలక్టర్ పి.రాజా బాబుని ఎపి రెవెన్యూ ఎస్ సి,ఎస్ టి ఎంప్లాయిస్ సర్వీస్ అసోసియేషన్ నాయకులు గురువారం ఆయన ఛాంబర్‌లో మర్యాద పూర్వకంగా కలసి అభినందనలు తెలిపారు. కలెక్టర్‌ను కలిసిన వారిలో అసోసియేషన్ రాష్ట్ర వర్కింగ్ పెసిడెంట్ సిహెచ్ చిట్టిబాబు, జిల్లా అధ్యక్షులు బి.శ్రీనివాస్ నాయక్ , రాష్ట్ర ఉపాధ్యక్షులు తూము వెంకటేశ్వరరావు, రాష్ట్ర ఈసీ మెంబర్ డి.సురేంద్రరావు , కార్యవర్గ సభ్యులు పి నాగబాబు ,టి.ఉదయ్ కుమార్, సి హెచ్ రాజేష్ బాబు, ఎం. మణి కుమార్, జి. కృష్ణ లు ఉన్నారు.

పానసోనిక్ కంపెనీలో ఉద్యోగావకాశాలు

ప్రజాశక్తి - మచిలీపట్నం అర్బన్

ఐటిఐ పూర్తి చేసిన అభ్యర్థులు నుండి తిరుపతి జిల్లా, శ్రీ సిటీలోని పానసోనిక్ లైఫ్ సొల్యూషన్స్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీలో ఉద్యోగాల కోసం దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారి ఎస్.శ్రీనివాసరావు ఒక ప్రకటనలో తెలిపారు. రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ (ఎపిఎస్‌డిసి) నిరుద్యోగులకు ఉద్యోగావకాశాలు కల్పించుటకు చేపట్టిన పరిశ్రమ ఆధారిత శిక్షణ, ఉపాధి కార్యక్రమంలో భాగంగా ఈ ఉద్యోగ అవకాశాలు కల్పించామని పేర్కొన్నారు. 2020-22 మధ్య ఐటిఐ పూర్తి చేసి, 18 నుంచి 25 సంవత్సరాల లోపు వయస్సు కలిగిన వారు అర్హులని పేర్కొన్నారు. ఎంపికైన వారికి రూ 15 వేలు వేతనం ఇస్తారని తెలిపారు. ఆసక్తి, తగిన అర్హతలు గల అభ్యర్థులు ముందుగా https://rboy/3b0o లింక్లో తమ పూర్తి వివరాలతో రిజిస్టర్ చేసుకోవాలని కోరారు. మరిన్ని వివరాలకు 99088 333503 సంప్రదించాలని తెలిపారు.

గృహ నిర్మాణాలను వేగవంతం చేయండి

ఎంపిడిఒ టి.సీతామహాలక్ష్మి

ప్రజాశక్తి-పెదపారుపూడి

రాష్ట్రప్రభుత్వం ఎంతో ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన గృహ నిర్మాణాలను వేగవంతం చేయాలని ఎంపీడీవో టి. సీతామహాలక్ష్మి కోరారు. నవరత్నాలు-పేదలందరికీ ఇళ్లు పథకంలో భాగంగా వైఎస్సార్ జగనన్న కాలనీల్లో ఇళ్ల నిర్మాణాలపై స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శులు, లే అవుట్ల ప్రత్యేక అధికారులు, హౌసింగ్ ఏఈ, ఇంజనీరింగ్ అసిస్టెంట్లతో ప్రత్యేకంగా ఏర్పాటుచేసిన సమావేశంలో ఆమె మాట్లాడారు. ప్రతి లే అవుట్‌ను సంబంధిత శాఖ అధికారులు సందర్శించి లబ్ధిదారులతో మాట్లాడి అధిక సంఖ్యలో ఇంటి నిర్మాణాలు ప్రారంభించి, పూర్తి చేయాలని ఎంపీడీవో సూచించారు. ఈ కార్యక్రమంలో హౌసింగ్ ఏఈ మల్లికార్జునరావు, మండల ఈవోపీఆర్డీ ఎం.నాగిరెడ్డి, సంబంధిత అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఎంపిడిఒ సీతామహాలక్ష్మి

త్యాగానికి ప్రతీక రంజాన్ : జడ్‌పిటిసి

గన్నవరం : ఈద్ ఉల్ ఫితర్ సందర్భంగా గురువారం గన్నవరం వాకర్స్ అసోసియేషన్ ఏర్పాటు చేసిన ఓ కార్యక్రమంలో జెడ్పీటీసీ అన్నవరపు ఎలిజబెత్ రాణి పాల్గొని ముస్లిం సోదరులకు శుభాకాంక్షలు తెలిపారు. త్యాగానికి ప్రత్యేక రంజాన్ అన్నారు. అనంతరం సేమ్యాల పాయసం పంపిణీ చేశారు. స్థానిక బాలుర ఉన్నత పాఠశాల క్రీడా మైదానంలో .. పోలీసు నియామక శిక్షణార్థ అభ్యర్థులకు కొత్తగా ఏర్పాటు చేసిన పిచ్‌ను పరిశీలించి లాంగ్ జంప్ ఆటను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ అధ్యక్షులు మడుపల్లి బాలకృష్ణమూర్తి, ప్రధాన కార్యదర్శి వీసం ప్రసాదరావు, కోశాధికారి గంప సాంబశివరావు, అసోసియేషన్ వ్యవస్థాపక అధ్యక్ష కార్యదర్శులు ముక్కామల సుబ్బారావు, టి ఎస్ ఆర్ కె ప్రసాద్, ప్రస్తుత కార్యవర్గ సభ్యులు షేక్ మున్వర్ అహమ్మద్, పువ్వుల ఆదినారాయణ (బాబ్జీ), ఎస్.వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

ప్రారంభిస్తున్న ఎఇ రాణి

కుటుంబ వైద్యానికి అత్యధిక ప్రాధాన్యత


వైద్య సిబ్బందితో మాట్లాడుతున్న గీతాభాయి

ప్రజాశక్తి-పమిడిముక్కల

రాష్ట్రప్రభుత్వం నూతనంగా ప్రారంభించిన ఫ్యామిలీ ఫిజీషియన్ ద్వారా ప్రజలందరికీ వైద్య సేవలు అందించటమే లక్ష్యమని జిల్లా వైద్య, ఆరోగ్యశాఖాధికారిణి జి.గీతాభాయి అన్నారు. పమిడిముక్కల మండలంలోని కపిలేశ్వరపురం పరిధిలోని మంటాడ సచివాలయంలో ఫ్యామిలీ ఫిజీషియన్ క్యాంపును గురువారం ఆమె పరిశీలించారు ఈ సందర్భంగా గీతాభాయి మాట్లాడుతూ సిఎం వైఎస్ జగన్మోహనరెడ్డి ప్రజలకు పూర్తిస్థాయిలో వైద్య సేవలు అందించటానికి చర్యలు తీసుకుంటున్నామన్నారు. రాష్ట్రప్రభుత్వం రూపొందించిన వైద్య విధానాన్ని జిల్లాలో పెద్దఎత్తున అమలు చేయటానికి నిరంతరం కృషిచేస్తున్నామన్నారు. ప్రజలకు వైద్యం అందించే క్రమంలో 105 రకాల మందులు, 14 పరీక్షలను చేయిస్తున్నామన్నారు. అంగన్వాడీ కేంద్రాల్లో పౌష్టికాహారం గర్భిణీలకు అందజేయడంలో నిర్లక్ష్యం వహించొద్దని కోరారు. పిల్లలకు ఐరన్ టాబ్లెట్‌లు అందించాలన్నారు. వేసవి కాలమైనందున ప్రతిఒక్కరూ వడదెబ్బ తగలకుండా జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు. జిల్లాలోని అన్ని ఆసుపత్రుల్లో రోగులకు అవసరమైన మందులు, సిబ్బంది అందుబాటులో ఉంచామన్నారు. ఈ కార్యక్రమంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ మమత, డాక్టర్ బాలాజీ ఏఎన్ఎం శ్రీలక్ష్మి, ఆశా వర్కర్లు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

మొదటి పేజీ తరువాయి

ఏదీ 'జలకళ' ?

చేస్తున్నారు. ప్రభుత్వం చెబుతున్న మాటలకు విద్యుత్ శాఖ అధికారులు తీరుకు సంబంధం లేకుండా పోయింది. నానా కష్టాలు పడి బోర్ వేయించుకున్నా విద్యుత్ కనెక్షన్ ఇవ్వడానికి ముందుకు రావడం లేదు. అదేమంటే ఉన్నతాధికారుల నుంచి ఉత్తర్వులు రాలేదని చెబుతున్నారు. మరి కొన్నిచోట్ల విద్యుత్ స్తంభాలు, ట్రాన్స్‌ఫార్మర్లు లేవనే సాకుతో కూడా పెండింగ్ పెడుతున్నారు. ఈ పథకానికి చాలా మంది దరఖాస్తు చేసుకున్నారు. కానీ వీటిల్లో ఇప్పటి వరకు బోర్లు తవ్విన వారి సంఖ్య 30 శాతానికి లోపుగానే ఉండటం గమనార్హం. బోర్లు తవ్వేందుకు ఎంపిక చేసిన గుత్తేదారులకు సకాలంలో బిల్లులు చెల్లించకపోవడంతో పాటు, వేసిన బోర్లకు విద్యుత్తు, మోటార్లు సమకూర్చడానికి అవసరమైన నిధులు కేటాయించకపోవడమే. జాప్యానికి ప్రధాన కారణంగా తెలుస్తోంది. బాపులపాడులో ఓ మహిళా రైతు పొలంలో ఏడాదిన్నర క్రితం బోరు వేశారు. ఇప్పటి వరకు విద్యుత్తు కనెక్షన్ ఇవ్వలేదు. ఇదే గ్రామానికి చెందిన మరో రైతు పొలంలో గతేడాది ఆరంభంలోనే బోరు చేశారు. ఆతర్వాత విద్యుత్తు సౌకర్యం కూడా కల్పించారు. కానీ ఇప్పటి వరకు మోటారు అమర్చకపోవడంతో పొలం వరకు వచ్చిన నీరు పంటకు చేరే పరిస్థితి లేకుండా పోయింది. ఉంగుటూరు మండలం ఆత్కూరుకు చెందిన ప్రసాద్ అనే రైతు బోరు వేయించుకొని విద్యుత్ కనెక్షన్ కోసం నెలల తరబడి ఎదురు చూస్తున్నాడు. అధికారులను కలిస్తే కనీసం స్పందించడం లేదు. ఎవరిని అడగాలో తెలియడంలేదు. గన్నవరం మండలంలోని మెట్ట గ్రామాల్లోని కొంతమంది రైతులు జల కళ కోసం ఎదురుచూస్తున్నారు. ప్రభుత్వ, విద్యుత్ శాఖ నిబంధనలు వీటికి అడ్డంకిగా మారాయని రైతులు ఆవేదన చెందుతున్నారు.

నాణ్యమైన విద్యుత్ సరఫరానే లక్ష్యం

వేసవిలో ఊహించని విధంగా విద్యుత్ వినియోగం అనూహ్యంగా పెరిగిందన్నారు. రాష్ట్రంలో పెండింగ్‌లో ఉన్న 1.25 లక్షల దరఖాస్తులకు సంబంధించి వ్యవసాయ విద్యుత్ కనెక్షన్లు మంజూరు చేశామన్నారు. 33/11కెవి సబ్ స్టేషన్‌కు స్థానిక ఎంపిపి, జడ్‌పిటిసి, ముగ్గురు రైతులు అధికారులతో కమిటీని ఏర్పాటు చేసి సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకున్నామన్నారు. 16,500 మెగా వాట్ల విద్యుదుత్పాదన సామర్థ్యంతో రూ.82,500 కోట్ల పెట్టుబడులతో 10 పాజెక్టులకు జూలైలో శంకుస్థాపన చేయనున్నామన్నారు. ఎంఎల్‌ఎ మల్లాదివిష్ణువర్ధన్ మాట్లాడుతూ శ్రీనగర్ కాలనీలో రూ.3.4 కోట్లు, మధురానగర్‌లో రూ.3.6 కోట్లు, ముత్యాలంపాడులో రూ.3.4 కోట్లతో 32/11 కెవి ఇండోర్ సబ్ స్టేషన్, ఉడా కాలనీలో రూ.2.6 కోట్లతో 33/11 కెవి సబ్ స్టేషన్లను ఏర్పాటు చేయడం ద్వారా లోడ్ రిలీఫ్‌కు దోహదపడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో నగర మేయర్ రాయన భాగ్యలక్ష్మి, డిప్యూటీ మేయర్ అవుతు శ్రీ శైలజారెడ్డి, ఎపి సిపిడిసిఎల్ ఛైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ జె. పద్మా జనార్ధన రెడ్డి, ఎస్ఇ మురళీ మోహన్, విజయవాడ టౌన్ ఆపరేషన్ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ సుధాకర్, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు రవిచంద్ర, నాగసాయి, స్థానిక కార్పొరేటర్లు తదితరులు పాల్గొన్నారు.

ప్రచార భేరీలో మాట్లాడుతున్న సిపిఎం ఎన్‌టిఆర్ జిల్లా కార్యదర్శి డివి.కృష్ణ

కొండపల్లిలో ప్రచార భేరీ

ప్రజాశక్తి - ఇబ్రహీంపట్నం : ఇబ్రహీంపట్నం మండలం కొండపల్లిలో గురువారం బిజెపి ప్రజా వ్యతిరేక విధానాలపై ప్రచార బేరీ జరిగింది. కొండపల్లి బి కాలనీ మషాఇఖ్ మస్జిద్ వద్ద సిపిఎం ఎన్టీఆర్ జిల్లా కార్యదర్శి డి.వి.కృష్ణ మాట్లాడుతూ కేంద్రంలో బిజెపి ప్రభుత్వాన్ని గద్దె దించితెనే దేశానికి మోక్షం కలుగుతుందన్నారు. విభజన హామీలు అమలు చేయడంలేదని, ప్రత్యేక హోదా ఇవ్వడంలేదని విమర్శించారు. కానీ రాష్ట్రంలోని అధికార వైసిపి, ప్రతిపక్ష టిడిపి, జనసేనలు బిజెపి అంటకాగుతున్నాయని విమర్శించారు.

పార్కు పనులను వేగవంతం చేయాలి

ప్రజాశక్తి - వన్‌టౌన్ : నగరపాలక సంస్థ కమిషనర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్, నగర మేయర్ రాయన భాగ్యలక్ష్మి గురువారం 46వ డివిజన్ కెఎల్ రావు పార్కు, కొండ ప్రాంతాలు, పలు వీధులలో పర్యటించి అభివృద్ధి పనులను వేగవంతం చేయాలని ఆదేశించారు. ఈపర్యటనలో అదనపు కమిషనర్ (ప్రాజెక్ట్స్) కె.వి.సత్యవతి, చీఫ్ ఇంజనీర్ ఎం.ప్రభాకరరావు, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు నారాయణమూర్తి, ఏ.ఎస్.ఎన్ ప్రసాద్, సూపరింటెండెండింగ్ ఇంజనీర్ (వర్క్స్) నరశింహమూర్తి, ఏడి హెచ్ శ్రీనివాస్, హెల్త్ ఆఫీసర్ డా.సురేష్ పాల్గొన్నారు.

IN THE COURT OF THE HON□BLE IV ASSISTANT CITY CIVIL JUDGE AT CHENNAI

O.S. No: 7044 OF 2021

M/s. SHARATH ENTERPRISES
REPRESENTED BY ITS PROPRIETOR:
Mr. M. S. SHARATH CHANDRA
No.8, Old No:14, SECOND STREET,
NANDANAM EXTENSION
CHENNAI - 600 035 ...PLAINTIFF

Versus

1. M/S VASAN GRAPHICS
Represented by its Managing Partner:
Mr. VENKATESWARA RAO
2. MR. VENKARESWARA RAO
Managing Partner:
M/s VASAN GRAPHICS
3. MRS. LAKSHMI
Partner: M/s Vasan Graphics
Wife of Mr. Venkateswara Rao,
All the defendants having the office:
D.No:26-20-6, II Floor, Swamy Street,
Gandhi Nagar, Vijayawada □ 520 003.
...DEFENDANT

TO
1. M/S. VASAN GRAPHICS
Represented by its Managing Partner:
Mr. VENKATESWARA RAO
2. MR. VENKARESWARA RAO
Managing Partner:
M/s VASAN GRAPHICS
3. MRS. LAKSHMI
Partner: M/s. Vasan Graphics
Wife of Mr. Venkateswara Rao,
All the defendants having the office:
D.No:26-20-6, II Floor, Swamy Street,
Gandhi Nagar, Vijayawada □ 520 003.
□Defendants

NOTICE

The Plaintiff above named has filed a Suit for recovery of a sum of Rs.56,618/- (Rupees Fifty Six Thousand and Six Hundred and Eighteen only) together with interest at the rate of 19% per annum towards the outstanding for the goods purchased. The Hon□ble IV Assistant City Civil Judge, Chennai was pleased to order notice through Publication returnable on 23.06.2023. Kindly appear before the Hon□ble IV Assistant City Civil Judge, High Court Campus, Chennai 600 104 on 23.06.2023 at 10:30 a.m. Failing which the suit will be decided in your absence.

Dated at Chennai this 21 st day of April 2023

L. RAJASEKAR
Counsel for the Plaintiff

CHANGE OF NAME

I, SIRAM LAKSHMI NARASIMHA (Old Name), Resident of D.No. 9-52-20, Kummari Street, Mahanthipuram, Vijayawada-520001. My Name has been changed to **SIRAM LAKSHMI NARASIMHAM (New Name)** Hereafter my name is known as **SIRAM LAKSHMI NARASIMHAM.**

ప్రకటన

నా క్లయింటు తెలంగాణ రాష్ట్రం, హైదరాబాద్, ముషీరాబాద్, చిక్కడపల్లి, స్ట్రీట్ నెం.11, అంజలి రెసిడెన్సీ, ప్లాట్ నెం. 402 రు, డోరు నెం.1-8-74/2 రు కాపురస్తురాలు బాబు శివజ్ఞానం గారి భార్య వామరాజు దుర్గా భవాని గారు సంజాయిషీ పొంది యావన్మందికి తెలియజేయునది, యన్.టి.ఆర్.జిల్లా, విజయవాడ రూరల్ మండలం, నున్న గ్రామ ఆర్.యస్.నెం. 372/2 రు దాఖలా వి.జి.టి.యం. ఉడా వారి రెగ్యులరైజేషన్ ప్రొసీడింగ్స్ నెం. సి2/4609/2010 రు దాఖలా రెగ్యులరైజ్ చేయబడిన లే-అవుట్ ప్లాన్ నెం. 285/2011 రు దాఖలా ప్లాటు నెం.11 రు దాఖలా చ.గ. 240.0లు స్థిరాస్తి ఖాళీ నివేశన స్థలమును విజయవాడ కాపురస్తులు చల్లా (లేటు) శ్రీరామమూర్తి గారి కుమారుడు చల్లా ప్రభాకర్ గారి వలన ది.27-08-2019వ తేదీన క్రయమును పొంది, శ్రీ నున్న సబ్ రిజిస్ట్రారువారి ఆఫీసులో 1వ పుస్తకం, దస్తావేజు నెం. 4123/2019రుగా విక్రయ దస్తావేజును రిజిష్టరు చేయించుకొని యున్నారు. అప్పటి లగాయతు సదరు ఆస్తిని వారు సర్వ హక్కులతో స్వాధీన పరచుకొని వారి స్వాధీన సర్వ సంపూర్ణ నిర్వివాద యాజమాన్య హక్కు భుక్తములతో అనుభవించుచూ యుండియున్నంతలో సదరు పై తెలిపిన వారి తాలూకు స్థిరాస్తిని సర్వే నిమిత్తం హైదరాబాద్ నుండి వియవాడ వచ్చి విజయవాడ నుండి నున్న వచ్చుచుండగా ది. 19-04-2023వ తేదీన నున్న-విజయవాడ మార్గమధ్యములో సదరు పై తెలిపిన నెం.4123/2019 రు ఒరిజినల్ విక్రయ దస్తావేజు పోయినట్లుగా గ్రహించి యున్నారు. కావున సదరు నెం.4123/2019 రు ఒరిజినల్ విక్రయ దస్తావేజు ఎవరికైనా దొరికిన యెడల నాకు గానీ, నా క్లయింటుకుగానీ అప్పజెప్పగలరు. సదరు నెం.4123/2019 రు దస్తావేజును ఉపయోగించి ఎవరైనా యెట్టి అన్యాక్రాంతములు జరిపినను నా క్లయింటు తీసుకొని యావత్తు సివిల్, క్రిమినల్ చర్యలకు బాధ్యులు కాగలరు. సదరు షెడ్యూలు దాఖలా ఆస్తి విషయమై ఎవరికైనా యెట్టి అభ్యంతరములు వున్నయెడల 10 రోజులలోగా నాకుగానీ, నా క్లయింటుకుగానీ లిఖిత పూర్వకముగా తెలియజేయగల నిర్ణయము. తరువాత వచ్చు ఆక్షేపణలు స్వీకరించబడవు.

షెడ్యూలు

యన్.టి.ఆర్‌జిల్లా, నున్న సబ్ రిజిస్ట్రారు వారి యిలాకా, విజయవాడ రూరల్ మండలం, నున్న గ్రామపంచాయతీ ఏరియాలో చేరిన, నున్న గ్రామ ఆర్.యస్.నెం. 372/2 రు దాఖలా వి.జి.టి.యం. ఉడా వారి రెగ్యులరైజేషన్ ప్రొసీడింగ్స్ నెం. సి2/4609/2010 రు దాఖలా రెగ్యులరైజ్‌చేయబడిన లే-అవుట్ ప్లాన్ నెం. 285/2011 రు దాఖలా ప్లాటు నెం.11 రు దాఖలా చ.గ. 240.0లు స్థిరాస్తి ఖాళీ నివేశన స్థలమునకు హద్దులు :

తూర్పు : ప్లాటు నెం. 12రు దాఖలా ఆస్తి.
దక్షిణం : అ.33.0 లు వెడల్పు గల రోడ్డు
పడమర : మీ తాలూకు ఆస్తి
ఉత్తరం : యం.శ్రీధర్‌గారి ఆస్తి.

యీ నాలుగు హద్దుల మధ్య చ.గ. 240.0 లు లేక చ.మీ. 200.67 ర్లు స్థిరాస్తి ఖాళీ నివేశన స్థలమును

తొర్లికొండ రామకృష్ణ, ఎం.ఎ., ఎల్ఎల్.బి.,
అడ్వకేట్.
నున్న, కృష్ణాజిల్లా.
ఫోన్ : 98491 84404

మహారాజశ్రీ 2వ అదనపు జిల్లా జడ్జి వారి కోర్టులో :: అమలాపురం

M.V.O.P.No. 199/2022

బిట్వీన్:
కె.పి.వి.వి.ఎన్.ఎ.వరప్రసాద్ వగైరాలు
...పిటీషనర్లు

అండ్

కె.సత్యానందం వగైరాలు ...రెస్పాండెంట్లు

రెస్పాండెంటు నెం.2 (ఆర్-2):
ధరణి టూర్స్ అండ్ ట్రావెల్స్, Rep. తాళ్ల వెంకట మురళీధరరావు, ఓనర్ ఆఫ్ ధరణి ట్రావెల్స్ బస్, B.No. NL 01 B 2291, R/o. C-7, ఇండస్ట్రియల్ ఎస్టేట్, అనిల్ స్వాతి బిల్డింగ్ ప్రక్కన, ఆటోనగర్, విజయవాడ, A.P.-520007.

పై నెంబరు పిటీషనర్లు నష్ట పరిహారం కేసులో మీహాజరు నిమిత్తం వాయిదా తేదీ **ది.04-05-2023 నాటికి కలదు. సదరు తేదీన పై కోర్టులో ఉదయం గం॥ 10:30 ని॥లకు హాజరై ఆక్షేపణలు ఉన్న ఎడల తెలుపుకొనవలెను.** లేని ఎడల మీ పరోక్షమున తీర్మానించబడును.

అమలాపురం, **కొమ్ముల వెంకటబుచ్చిరాజు**
20-04-23. అడ్వకేట్, అమలాపురం.

BEFORE THE DISTRICT CONSUMER COMMISSION
AT :: NALGONDA (T.S)
P.P. No. **3** OF **2018**
In
C.C. NO. **40** OF **2015**

Between:
Dr. M. Chandra Mouli
... Petitioner

AND

1) The Agri Gold Farm Estates India (P) Ltd., Nalgonda & Another
To
The Agri-Gold, Plot No.6, D.No. 40.6-3, Old Revenue Colony, Nimmagadda Somashekara Rao Street, Labbipet, Vijayawada.520010. A.P. India.
Rep. By its Administrative Officer M.Shyam Prasad.
.... Respondents / Opp. Parties **No. 1&2**

NOTICE

Please take notice that the above named Petitioner has filed the penalty petition for non-complying the orders in the complaint against you i.e., Respondent/Opposite Parties, and being posted <u>On **27-04-2023 at 10:30** AM for the appearance of Respondent / O.P. No.2.</u> Therefore, you are required to attend and answer personally or with pleader, failing which the matter will be decided as ex-parte.

// BY ORDER OF THE HON'BLE COMMISSION //

Sd/-
G.PRAKASH
Advocate,
Nalgonda T.S
Ph: 9396645490

Nalgonda:
Date: 20-04-2023

జగ్గయ్యపుట పురపాలక సంఘము

బహిరంగ వేలము నోటీసు-3

ఆర్.ఓ.సి. నెం. 211/2022-ఎ1 **తేది: 20-04-2023**

జగ్గయ్యపేట పురపాలక సంఘ ఆధీనములో గల విశాఖఖుక్కు కళావేదిక నందు జరుగు కార్యక్రమములకు అద్దె వసూలు చేసుకొను హక్కు కొరకు ది. 27-04-2023 గురువారం ఉదయం 11-00 గం.లకు పురపాలక సంఘ కార్యాలయ ఆవరణలో కమీషనరు వారిచే నిర్వహించు వేలం పాటలకు సంబంధించి పాట పాడుకొనుటకు దిగువ తెలిపిన విధముగా ధరావత్తు చెల్లించి జగ్గయ్యపేట పురపాలక సంఘ కమీషనరు వారు లేదా జగ్గయ్యపేట మండల రెవిన్యూ అధికారి వారిచే 2023 సం॥నకు ధృవీకరించిన సాల్వెన్సీ సర్టిఫికెటు దాఖలు పరచవలెను. అట్లు లేని యెడల సాల్వెన్సీ సర్టిఫికెటు విలువకు సమానమైన నగదు రూ.4,00,000/- సొమ్ముతో వేలం పాటలో పాల్గొనుటకు అవకాశము కలదని తెలియపర్చడమైనది. సరైన పాట సొమ్ము రాని యెడల పాటను వాయిదా వేయుటకు నిలుపుదల చేయుటకు కమిషనర్ గారికి పూర్తి అధికారము కలదు. గెజిట్ నెం. 09/NTR/2023, తేది: 23-3-2023లోని నిబంధనలకు లోబడి బహిరంగ వేలము నందు పాల్గొనవలెను.

వ.నెం.	గుత్త వివరము	వేలము సమయము నందు ముందుగా చెల్లించవలసిన ధరావత్తు రూ.	సాల్వెన్సీ విలువ రూ.	గుత్త కాలము
(1)	(2)	(3)	(4)	(5)
1.	జగ్గయ్యపేట పురపాలక సంఘ అధీనములో గల ఉక్కు కళా వేదిక నందు జరుగు కార్యక్రమములకు అద్దెలు వసూలు చేసుకొను హక్కు కొరకు	1,00,000/-	4,00,000/-	మూడు సంవత్సరములకు

ఇతర వివరముల కొరకు మున్సిపల్ రెవెన్యూ అధికారి / రెవెన్యూ ఇన్‌స్పెక్టరు వార్లను కార్యాలయ పనివేళల యందు సంప్రదించవలసినదిగా తెలియజేయటమైనది.

సం/- కమీషనరు,
జగ్గయ్యపేట పురపాలక సంఘము

ఎల్ఐసి పాలసీ బాండ్ పోయినది

మైలవరం మండలం వెల్వడం గ్రామ కాపురస్థుడైన కుడుముల వెంకట నారాయణరెడ్డి S/o రాఘవరెడ్డి తన పేరున ఎల్ ఐ సి భీమా తీసుకొని ఉన్నారు. ఇటీవల పని నిమిత్తం విజయవాడ వెళుతుండగా మార్గమధ్యలో ఒరిజినల్ ఎల్.ఐ.సి బాండ్ (పాలసీ) నంబర్ 686657526తో పాటు ఇతర దస్తావేజులు పోయినవి.కావున ఎవరికైనా దొరికిన ఎడల ఈ క్రింది చిరునామాకు అందజేయగలరని మనవి.

ఇట్లు...
కుడుముల వెంకట నారాయణరెడ్డి
S/o రాఘవరెడ్డి, వెల్వడం (గ్రామం)
మైలవరం(మండలం). సెల్:-9000691604

ప్రకటన

నా క్లయింటు అయిన పశ్చిమగోదావరి జిల్లా, ఉండి గ్రామ కాపురస్తులు అయిన 1) పాకలపాటి కృష్ణంరాజు తండ్రి బుచ్చిరాజు 2) పాకలపాటి రామరాజు తండ్రి బుచ్చిరాజు 3) పాకలపాటి అప్పలరాజు తండ్రి బుచ్చిరాజు) 4) పాకలపాటి శారద భర్త పాకలపాటి సుబ్బారావు గార్లు నాకు ఇచ్చిన సంజాయిషీ ప్రకారం యావన్మందికి తెలియజేయునది ఏమనగా...

కృష్ణాజిల్లా, విజయవాడ, లబ్బీపేట గ్రామ కాపురస్తులు అయిన ప్రస్తుతం మేడ్చల్‌లో వుంటున్న సుంకర వీరబ్రహ్మంగారి కుమారుడు శ్రీ కృష్ణగారికి కృష్ణాజిల్లా, గుడ్లవల్లేరు మండలం, విన్నకోట గ్రామంలోని య.2.50 సెంట్లు భూమి (ప్రసుత్తం చేపల చెరువు)ని ఆర్థిక ఇబ్బంది వలన అమ్ముతానని ఇతరులతో చెప్పగా, నా 1 నుండి 3వ క్లయింటుకు తండ్రిగారు మరియు 4వ క్లయింటుకు మామగారైన పాకలపాటి బుచ్చిరాజు తండ్రి : అప్పలరాజు గారికి, శ్రీ కృష్ణగారు చెప్పిన ధరనచ్చి ఈ క్రింది షెడ్యూలు దాఖలా ఆస్తిని కొనుటకు ముందుకు రాగా, ది. 11-05-2010న సదరు షెడ్యూలు దాఖలా ఆస్తిని రూ.15,75,000/-లకు కొనుటకు అంగీకరించి సదరు మొత్తంలో రూ.3,00,000/- (అక్షరాల మూడు లక్షల రూపాయలు) అడ్వాన్సుగా ఇచ్చి, మిగిలిన క్రయ ధనము రూ.12,75,000/-లను ది.30-06-2010వ తేదీలోగా చెల్లించి నా 1 నుండి 3వ క్లయింటు తండ్రిగారు మరియు నా 4వ క్లయింటు మామగారు అయిన పాకలపాటి బుచ్చిరాజుగారి పేరున రిజిష్టర్ చేసే విధంగా ది.11-05-2010వ తేదీన స్వాదీన అగ్రిమెంట్ వ్రాయించియున్నారు. సదరు బుచ్చిరాజు గారు మరియు శ్రీ కృష్ణ గారి మధ్యఉన్న సఖ్యత కారణంగా ది.30-01-2012వ తేదీన రూ. 8,09,000/- (అక్షరాల ఎనిమిది లక్షల తొమ్మిది వేల రూపాయలు) చెల్లించియున్నారు. 1 నుండి 3 క్లయింటుల తండ్రిగారు మరియు నా 4వ క్లయింటు మామగారైన పాకలపాటి బుచ్చిరాజుగారు పలుమార్లు సుంకర శ్రీ కృష్ణగారిని మిగిలిన మొత్తం రూ. 4,66,000/-లు తీసుకొని సదరు అగ్రిమెంటు ప్రకారం షెడ్యూలు దాఖలా ఆస్తిని రిజిష్టర్ చేయమని పలుమార్లు కోరగా చేస్తానంటూ కాలయాపన చేస్తూ సుంకర శ్రీకృష్ణ గారు ది.05-06-2012 ఎవరికీ ఎటువంటి వీలునామాలుగానీ వ్రాయకుండా సహజ మరణంను పొందియున్నారు.

అలాగే నా 1 నుండి 3వ క్లయింటులకు తండ్రిగారైన మరియు నా 4వ క్లయింటు మామగారైన పాకలపాటి బుచ్చిరాజు గారు ఎవరికి ఎటువంటి వీలునామాలు గానీ, అగ్రిమెంటులుగానీ వ్రాయకుండా ది. 03-03-2012న సహజమరణం పొందియున్నారు. సదరు శ్రీకృష్ణ గారు చనిపోయిన తర్వాత నా క్లయింటు పలుమార్లు మిగిలిన మొత్తం తీసుకొని షెడ్యూలు దాఖలా ఆస్తిని రిజిష్టరు చేయమని సుంకర శ్రీకృష్ణ గారి వారసులు అయిన సుంకర విజయదుర్గ, సుంకర లక్ష్మీనారాయణ ప్రసాద్ మరియు సుంకర మేఘనలను పలుమార్లు కోరగా దురుద్దేశపూర్వకంగా కాలయాపన చేయుచూ సదరు అగ్రిమెంటు ప్రకారం రిజిష్టరు చేసియుండుటలేదు. సదరు సుంకర శ్రీ కృష్ణగారి వారసులైన సుంకర విజయదుర్గ, సుంకర లక్ష్మీ నారాయణ ప్రసాద్ మరియు మేఘనలు నా క్లయింటును నష్టపరచవలెనని దురుద్దేశ్యంతో సదరు షెడ్యూలు దాఖలా ఆస్తిని ఇతరులకు అన్యాక్రాంతం చేయుటగాని, అమ్మటం గాని లేదా అగ్రిమెంటుగానీ చేయుటకు ప్రయత్నం జరుగుతున్నట్లుగా నా క్లయింట్లుకు తెలియవచ్చినది. అట్టి ప్రయత్నము లన్నియును నిరుపయోగములు అన్నియూ, అట్టి ప్రయత్నం చట్ట ప్రకారం నా క్లయింట్లను బైండు చేయజాలవని ఈ ప్రకటన తేదీ నుండి మూడు రోజుల వ్యవధిలో నా క్లయింట్లు పేరున సదరు షెడ్యలు దాఖలా ఆస్తిని రిజిష్టర్ చేయవలసినదిగాను లేనియెడల చట్ట ప్రకారం మీపై తగు చర్య తీసుకొనబడునని యిందుమూలముగా తెలియజేయడమైనది.

షెడ్యూలు

కృష్ణాజిల్లా, గుడ్లవల్లేరు మండలం, కవుతరం సబ్ రిజిస్ట్రారు యిలాకా విన్నకోట గ్రామంలోని ఆర్.యస్. నెం. 117-1లో య.2.50 సెంట్లకు భూమి (ప్రస్తుత చేపల చెరువు) హద్దులు :

తూర్పు : సుంకర కృష్ణమోహన్ గారి చేపలచెరువు
దక్షిణం : రోడ్డు
పడమర : ముప్పిరిశెట్టి శివశంకరరావు గారి చేపలచెరువు
ఉత్తరం : సుంకర శ్రీకృష్ణ గారి చేపల చెరువు (మా చేపల చెరువు)

గుడివాడ
ది.19-04-2023

ఇట్లు
శ్రీమతి కాసాని సీతామహాలక్ష్మి
అడ్వకేట్, గుడివాడ.
సెల్ : 9849331924.

జిల్లాలో పర్యాటక రంగ అభివృద్ధికి చర్యలు : కలెక్టర్

ప్రజాశక్తి కలెక్టరేట్ (కృష్ణా)

జిల్లాలో పర్యాటక రంగం అభివృద్ధికి చర్యలు తీసుకుంటున్నట్లు కలెక్టర్ పి.రాజా బాబు తెలిపారు. ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.ఎస్.జవహర్ రెడ్డి గురువారం జిల్లా కలెక్టర్లతో వీడియోకాన్ఫరెన్స్



సమావేశంలో మాట్లాడుతున్న రాజాబాబు

నిర్వహించి గృహ నిర్మాణం, రీసర్వే, జాతీయ రహదారుల ప్రాజెక్టులకు భూసేకరణ, స్పందన, రెవెన్యూ సంబంధిత భూ సమస్యల పరిష్కారం, వ్యవసాయం, ఉద్యాన, మత్స్యశాఖ ప్రగతి తదితర అంశాలపై వీడియోకాన్ఫరెన్స్ నిర్వహించారు.జిల్లా కలెక్టర్ పి.రాజాబాబు కలెక్టరేట్ లోని వారి చాంబర్ నుండి జాయింట్ కలెక్టర్ డా.అపరాజిత సింగ్ తో కలిసి వీడియోకాన్ఫరెన్స్ లో పాల్గొన్నారు. జిల్లాలో గృహ నిర్మాణం, రీసర్వే, స్పందన, వ్యవసాయం, ఉద్యాన, పట్టు పరిశ్రమ, మత్స్యశాఖ, ఉపాధిహామీ, పంచాయతీరాజ్ శాఖల ప్రగతి సీఎస్కు కలెక్టర్ వివరించారు. ఈ సందర్భంగా జిల్లాలో ప్రభుత్వ ప్రాధాన్యతా కార్యక్రమాలు గృహ నిర్మాణం, రీసర్వే, జాతీయ రహదారుల ప్రాజెక్టులకు భూసేకరణ, రెవెన్యూ సంబంధిత భూసమస్యల పరిష్కారం తదితర అంశాలపై నిర్దేశించిన ప్రగతి లక్ష్యాలు సాధించాలని జిల్లా కలెక్టర్ అధికారులను ఆదేశించారు. అలాగే జిల్లాలో పర్యాటక రంగం అభివృద్ధికి చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ఈ ప్రక్రియలో భాగంగా హంసలదీవి వద్ద బీచ్ రిసార్ట్ ఏర్పాటుకు అవసరమైన భూమి గుర్తించాలని అధికారులకు సూచించారు. అలాగే మంగినపూడి బీచ్ అభివృద్ధికి ప్రణాళికలు రూపొందించి ప్రతిపాదనను పంపినట్లు తెలిపారు. జిల్లాలో చిరుధాన్యాల ఉత్పత్తి అధికం చేయడానికి, సాగు విస్తీర్ణం పెంపునకు కృషి చేస్తున్నట్లు రైతులను చిరుధాన్యాల సాగునకు ప్రోత్సహించాలని అధికారులకు సూచించారు. జిల్లాలో రీసర్వే ప్రగతికి సంబంధించి ఇప్పటి వరకు 109 గ్రామాల్లో రీసర్వే పూర్తిచేసి 13వ నోటిఫికేషన్ జారీ చేసినట్లు తెలిపారు. జిల్లాలో మొత్తం 502 గ్రామాలకు గాను 476 గ్రామాలలో డ్రోన్ ఫ్లై పూర్తయ్యిందన్నారు. జిల్లాకు కేటాయించిన 48 రోవర్స్ పూర్తిస్థాయిలో పనిచేసేలా చూడాలన్నారు. రీసర్వే ప్రక్రియ త్వరగా పూర్తి చేయాలన్నారు. రీసర్వే పూర్తయిన గ్రామాల్లో సరిహద్దు రాళ్ల ఏర్పాటుకు ప్రాధాన్యత నివ్వాలన్నారు. ఇప్పటి వరకు జిల్లాకు 94,454 సరిహద్దు రాళ్లు వచ్చాయని, వీటిల్లో 66,771 రాళ్లు పాతినట్లు తెలిపారు. వెబ్ ల్యాండ్ 2.0 నందు 97 గ్రామాల రీసర్వే డేటాను అప్లోడ్ చేయడం జరిగిందన్నారు. భూహక్కు పత్రాలు 33,190కు గాను 31,463 జనరేట్ చేయడం జరిగిందన్నారు. అదే విధంగా జిల్లాలో గృహనిర్మాణ ప్రగతికి సంబంధించి మొత్తం 91,300 గృహాలు మంజూరు కాగా, ఇప్పటి వరకు 85,240 గ్రౌండింగ్ అయ్యాయని, 14,217 గృహాలు పూర్తయ్యాయని అన్నారు. గృహ నిర్మాణాలు వేగవంతం చేయాలన్నారు. స్టేజ్ కన్వర్షన్ ప్రగతి సాధనకు దృష్టిసారించాలని, వారం వారం నిర్దేశించిన లక్ష్యాలు సాధించాలన్నారు. గృహనిర్మాణాలు మొదలు పెట్టిన 85,240 మంది గహాలకు గాను, స్వయం సహాయక సంఘాల్లో సభ్యులైన 55,755 మంది లబ్దిదారులకు (65 శాతం) బ్యాంకు రుణాలు మంజూరు చేయించినట్లు తెలిపారు. గృహనిర్మాణాలు పూర్తి అయిన 14,217లో 75 శాతం గృహాలకు విద్యుత్, 74 శాతం తాగునీటి సౌకర్యం కల్పించినట్లు తెలిపారు. వ్యవసాయశాఖకు సంబంధించి ఖరీఫ్ , రబీలో ఈ-క్రాప్ బుకింగ్ నూరు శాతం జరిగిందని తెలిపారు. వైయస్ఆర్ యంత్రసేవ పథకం అమలుకు జిల్లాలో ప్రతి ఆర్బీకే పరిధిలో నాలుగైదు మంది రైతులతో గ్రూపులు ఏర్పాటు చేసి, ఈ గ్రూపులతో 129 కమ్యూనిటీ హైరింగ్ సెంటర్లు ఏర్పాటు లక్ష్యానికి గాను 125 గ్రూపులు ఏర్పాటు చేసినట్లు, వీరికి త్వరలో వ్యవసాయ యంత్ర పరికరాలు అందజేస్తామన్నారు. ఈ సమావేశంలో డిఆర్వో ఎం. వెంకటేశ్వర్లు, కెఆర్ఆర్సీ స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ బి.శివ నారాయణ రెడ్డి, డిప్యూటీ కలెక్టర్ ట్రైనింగ్ చైతన్య, హౌసింగ్ పీడీ జివి. సూర్యనారాయణ, సర్వే ఏడీ గోపాల్రాజా, డిఆర్ డిఎ పిడి పిఎస్ఆర్.ప్రసాద్, జడ్పీ సీఈఓ జ్యోతిబసు, డిపిఓ నాగేశ్వరనాయక్, జిల్లా వ్యవసాయాధికారి ఎం. విజయ భారతి, ఉద్యానశాఖాధికారి జె.జ్యోతి తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.

గన్నవరంలో పోటీకి టిడిపి అభ్యర్థి సిద్ధం : చింతమనేని

ప్రజాశక్తి-గన్నవరం

టిడిపి గన్నవరం నియోజకవర్గ టికెట్ కోసం పది మంది వ్యక్తులు ప్రయత్నిస్తున్నారని, నిన్నగాక మొన్న టిక్కెట్ ఇస్తే రూ. 150 కోట్లు ఖర్చు పెడతానని ఓ నాయకుడు తనకి ఫోన్ చేశాడని టిడిపి రాష్ట్ర నేత, మాజీ మంత్రి చింతమనేని ప్రభాకర్ వెల్లడించారు. గన్నవరంలో టిడిపి పట్టణ అధ్యక్షులు జాస్తి శ్రీధర్‌రావు ఆధ్వర్యంలో మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన చింతమనేని మాట్లాడుతూ వైకాపా సర్కారు వెంటిలేటర్ మీద ఉందన్నారు. 95 శాతం పని అయిపోయింది.. ప్రభుత్వం కుప్ప కూలడానికి కేవలం 5శాతం మాత్రమే మిగిలి ఉందన్నారు. బాబాయ్ హత్యను అడ్డం పెట్టుకొని సీఎం జగన్మోహన్ రెడ్డి రాజకీయ వ్యభిచారం చేశాడన్నారు. ముఖ్యమంత్రి కూడా ఏపీ రాజధాని ఎక్కడో చెప్పలేని దౌర్భాగ్య పరిస్థితి నెలకొందని పేర్కొన్నారు. గన్నవరం నాయకులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు. అతి త్వరలో మంచి నాయకుడు వస్తారని చెప్పారు. గన్నవరం తెదేపా టికెట్ కోసం సుమారు పదిమంది ప్రయత్నిస్తున్నారని.. నిన్నకాక మొన్న రూ.150 కోట్లు పెడతా టికెట్ ఇప్పించాలని ఒకరు తనను కోరారన్నారు. 175 నియోజకవర్గాల్లో వైకాపా సైకోలు తయారయ్యారని చింతమనేని విమర్శించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు దొంతు చిన్న, గూడపాటి తులసి మోహన్, మండవ లక్ష్మి, నరసయ్య తదితరులు పాల్గొన్నారు.

గన్నవరంలో కేకును కట్‌చేస్తున్న చింతమనేని ప్రభాకర్

బిబిగూడెంలో 'మా నమ్మకం నువ్వే జగన్'

ప్రజాశక్తి-గన్నవరం

గన్నవరం మండలం బి.బి గూడెంలో మా నమ్మకం నువ్వే జగన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. వైసిపి నాయకులు వాలంటీర్లు, గృహసారథులతో కలిసి ఇంటింటికీ వెళ్లారు. వైసిపి ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాల గురించి

గన్నవరంలో

వివరించారు. ఇళ్లకు జగన్ స్టిక్కర్లు అంటించారు. గ్రామ పార్టీ సీనియర్ నాయకులు బోయపాటి బసవ పూర్ణయ్య, బోయపాటి మురళీకృష్ణ, సామల ఆంజనేయులు, తమ్మిశెట్టి రవిబాబు మాట్లాడారు. ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలు అందరికీ అందేలా చూస్తున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ సభ్యులు, పంచాయతీ వార్డు మెంబర్లు, పలువురు కార్యకర్తలు, పార్టీ నాయకులు పాల్గొన్నారు. **మోపిదేవి :** ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన మా నమ్మకం నువ్వే జగనన్న కార్యక్రమం మోపిదేవి మండలంలో గురువారం కొనసాగింది. గ్రామ సచివాలయ కన్వీనర్లు, గ్రామ వాలంటీర్లు, గృహ సారథులు స్థానిక నేతలతో కలిసి తిరుగుతూ, ప్రభుత్వ పథకాల లబ్దిపై సర్వే నిర్వహిస్తున్నారు. మోపిదేవి ప్రధాన రహదారి వెంబడి గురువారం సాయంత్రం కార్యక్రమాన్ని నిర్వహించారు. మోపిదేవి మండలంలోని 12 గ్రామ సచివాలయాల పరిధిలో 95 శాతానికిపైగా మా నమ్మకం నువ్వే జగనన్న కార్యక్రమం పూర్తయినట్లు గ్రామ సచివాలయాల మోపిదేవి మండల కన్వీనర్ కోసూరు శివనాగమల్లేశ్వరరావు తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ పాలకవర్గ సభ్యులు కేశాని రాము, పిఏసిఎస్ మాజీ చైర్మన్ కామిశెట్టి వెంకట సురేష్ బాబు, గ్రామ ప్రముఖులు నందిగం అభిషేక రావు తదితరులు పాల్గొన్నారు.

మోపిదేవిలో

రంజాన్ తోఫా పంపిణీ

ప్రజాశక్తి-గుడ్లవల్లేరు

టిడిపి పార్టీ సీనియర్ నాయకులు వెనిగండ్ల రాము ఆధ్వర్యంలో గుడ్లవల్లేరు మండలంలో అంగలూరు, కౌతరం, వడ్లమన్నాడు, డోకిపర్రు, ఉలవలపూడి, వేమవరం, నాజెండ్ల గ్రామాల్లో ముస్లింలకు రంజాన్ తోఫా ను గురువారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వెనిగండ్ల రాము మాట్లాడుతూ రంజాన్ పండుగ సందర్భంగా గుడివాడ నియోజకవర్గంలో ప్రతి ముస్లిం కుటుంబానికి రంజాన్ కానుకగా ఈ రంజాన్ తోఫా పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. ముస్లిం సోదరులకు ఎలాంటి ఇబ్బంది వచ్చినా తాను అండగా నిలుస్తానని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో టిడిపి పార్టీ నాయకులు, మెనిగండ్ల ఫౌండేషన్ ప్రతినిధులు పాల్గొన్నారు. **గుడివాడ :** స్థానిక ఏలూరురోడ్డులోని వెనిగండ్ల కార్యాలయంలో చంద్రబాబు జన్మదిన వేడుకలను నిర్వహించారు. టిడిపి నాయకులు, ఎన్ఆర్ఐ వెనిగండ్ల ఫౌండేషన్ అధినేత వెనిగండ్ల రాము అధ్వర్యంలో కేక్ కట్ చేసి అనతరం ముస్లింలకు రంజాన్ తోఫాను అందజేశారు. అనంతరం ముస్లింలకు రంజాన్ తోఫాను అందజేశారు.

రోడ్డు ప్రమాదంలో వ్యక్తికి గాయాలు

ప్రజాశక్తి-గన్నవరం హనుమాన్ జంక్షన్

బాపులపాడు మండలం వీరవల్లి పోలీసుస్టేషన్ పరిధి డెల్టా షుగర్ ఫ్యాక్టరీ వద్ద జాతీయ రహదారి మొక్కలకు నీళ్లు పోస్తున్న ట్యాంకరును గురువారం ఓ లారీ ఢీకొట్టింది. దీంతో ట్యాంకర్ నడుపుతున్న డ్రైవర్ తీవ్రంగా గాయపడ్డారు. సమాచారం అందుకున్న వీరవల్లి పోలీసులు ప్రమాద స్థలానికి చేరుకుని 108 వాహనంలో చిన్నఅవుటపల్లి పిన్నమనేని సిద్ధార్థ వైద్య ఆసుపత్రికి తరలించారు. స్వల్పంగా గాయబడిన లారీ డ్రైవర్‌ను చికిత్స నిమిత్తం హైవే అంబులెన్స్ ద్వారా గన్నవరం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. పోలీసులు, హైవే పెట్రోలింగ్ సిబ్బంది క్రేన్ సాయంతో ప్రమాదానికి గురైన వాటర్ ట్యాంకర్, లారీ రహదారిపై నుంచి తొలగించి ట్రాఫిక్‌కు ఇబ్బంది లేకుండా పక్కకు తీయించారు.

ప్రమాదంలో తెగిన విద్యార్థి చేతివేళ్లు

ప్రజాశక్తి-ఘంటసాల

ఘంటసాల మండల పరిధిలోని లంకపల్లి గ్రామ శివారులో గురువారం జరిగిన ప్రమాదంలో ఓ విద్యార్థి చేతి మూడు వేళ్లు తెగిపోయాయి. కోడూరు మండలానికి చెందిన వి.భగత్ సింగ్ రుద్రవరం గురుకుల పాఠశాలలో 9వ తరగతి చదువుతున్నాడు. పరీక్ష రాసి మచిలీపట్నం నుంచి ఆర్టీసీ బస్సులో వాళ్ల అమ్మ కుమారితో కలిసి చల్లపల్లి మీదుగా కోడూరు వెళ్తున్నాడు. ఈ క్రమంలో లంకపల్లి వద్ద ప్రయాణిస్తున్న బస్సును వెనుక నుండి ఓవర్ టేక్ చేసి ముందుకు వెళ్లేందుకు ట్రక్కు ఆటో ప్రయత్నం చేసింది. ఈ క్రమంలో బస్సులో కూర్చున్న భగత్ సింగ్ కుడి చెయ్యి కిటికీలో బయటకు పెట్టడంతో ఒక్కసారిగా ట్రక్కు ఆటో చేతి వేళ్లకు తగలటంతో మూడు వేళ్లు తెగిపోయాయి. హుటాహుటీన స్థానికులు చల్లపల్లి 108కు సమాచారం ఇవ్వటంతో ఈఎంటి బసవరాజు, పైలట్ సంకీరణ్ సంఘటనా ప్రాంతానికి చేరుకుని విద్యార్థిని మచిలీపట్నం తరలించారు. మెరుగైన వైద్య చికిత్స నిమిత్తం విజయవాడ తరలించాలని వైద్యులు సూచించగా, విజయవాడ తరలించారు.

ఇద్దరు ముద్దాయిలకు జైలు శిక్ష

ప్రజాశక్తి-గన్నవరం

గన్నవరం మండలం కేసరపల్లి శివారు దుర్గాపురం వద్ద 2021 జులై 30వ తేదీన వెటర్నరీ కళాశాలలో చదువుతున్న విద్యార్థి కోట శంకర్‌ను బెదిరించి అతని వద్ద నుంచి సెల్ ఫోను బంగారు ఉంగరం ఎత్తుకుపోయిన కేసులో ముద్దాయిలైన కె.సంపత్ కుమార్(దుర్గాపురం), బాణావతు లక్ష్మణ జితేంద్ర (వీరపనేనిగూడెం)లకు గన్నవరం 12వ ఎం ఎం కోర్టు న్యాయమూర్తి శిరీష ఒక్కొక్కరికి ఏడాది కఠిన కారాగార జైలు శిక్ష, రూ.1000 జరిమానా విధిస్తూ గురువారం తీర్పు చెప్పారు. పై కేసులో ముద్దాయిలపై నేరం రుజువైనందున న్యాయమూర్తి వారికి జైలు శిక్ష విధించారు. ప్రాసిక్యూషన్ తరపున ఏపిపి ప్రసన్న వాదించారు. గన్నవరం పోలీసులు కేసు దర్యాప్తు చేశారు.

చేపల చెరువు వద్ద వ్యక్తి మృతి

ప్రజాశక్తి-గన్నవరం

ఘంటసాల మండల పరిధిలోని గోగినేనిపాలెం గ్రామ శివారు చేపల చెరువు వద్ద వ్యక్తి ప్రమాదవశాత్తు మృతి చెందిన సంఘటన గురువారం ఉదయం జరిగింది. స్థానికులు తెలిపిన వివరాల మేరకు చేపల చెరువు వద్ద కాపలా ఉంటున్న కనగాల శ్రీనివాసరావు (35) గురువారం ఉదయం ఎప్పటిలాగానే చేపలకు మేత వేసేందుకు వచ్చాడు. టిఫిన్ చేసి చేతులు, కాళ్లు కడుకుంటున్న నేపథ్యంలో పంకాలు తిప్పడానికి ఏర్పాటుచేసిన ఆయిల్ ఇంజన్ కు టవలు చుట్టుకుని చెరువులో మునిగి ప్రమాదవశాత్తు మృతి చెందినట్లు తెలిపారు. మృతునికి భార్య, ఇద్దరు కుమారులు ఉన్నారు.

హెల్త్ సెక్రటరీల నిరసన

ప్రజాశక్తి-గుడివాడ

ఏపీ గ్రామ వార్డు సచివాలయ హెల్త్ సెక్రెటరీలపై పలు జిల్లాల్లో చేస్తున్న ఆరోపణలు మానుకోవాలని ఏపీ గ్రామ వార్డు సచివాలయ హెల్త్ సెక్రటరీస్ నాయకులు అన్నారు. గురువారం స్థానిక గ్రామ వార్డు సచివాలయ వద్ద ఏఎన్ఎమ్స్ హెల్త్ సెక్రెటరీస్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షురాలు సునిత మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సుహాసిని, హేమలత, రమాదేవి,సోని, సులోచన, సుధారాణి, మాధవి,భవాని పాల్గొన్నారు.

చెస్ టోర్నమెంట్ ప్రారంభం

ప్రజాశక్తి-ఎడ్యుకేషన్: నగరంలోని గ్రీన్ స్కూల్ నందు రాష్ట్రస్థాయి రేటింగ్ చెస్ టోర్నమెంట్ గురువారం ప్రారంభమైంది. అండర్-17 బాలికల రేటింగ్ టోర్నమెంట్‌ను గ్రీన్ స్కూల్ ప్రిన్సిపాల్ సిహెచ్.సుస్మిత, బ్రైట్ చిల్డ్రన్స్ హాస్పటల్ డైరెక్టర్ డాక్టర్ ఆర్.శ్రీనివాసరావు మొదటి ఎత్తు వేసి ప్రారంభించారు.

టోర్నమెంట్ ఆర్బిటర్ ఎ.ఉదయ్‌కుమార్ సమక్షంలో ఆడిన ఆట డ్రాగా ముగిసింది. ఈ సందర్భంగా కృష్ణాజిల్లా చెస్ అసోసియేషన్ సెక్రటరీ యన్.యం.ఫణికుమార్ మాట్లాడుతూ ఈ టోర్నమెంట్‌లో ఎంపికైన మొదటి ఇద్దరు క్రీడాకారులు పంజాబ్‌లో మే 1వ తేదీ నుండి 9వ తేదీ వరకు జరిగే జాతీయ స్థాయి చెస్ టోర్నమెంట్‌కు రాష్ట్రం తరపున ప్రాతినిధ్యం వహిస్తారన్నారు. రాష్ట్రస్థాయిలో నిర్వహిస్తున్న పోటీలకు 50 మంది బాలికలు పాల్గొంటున్నారని తెలిపారు. పోటీలకు చక్కని వసతి సౌకర్యం కల్పించిన గ్రీన్ స్కూల్ యాజమాన్యానికి కృతజ్ఞతులు తెలిపారు.

ఇన్సూరెన్స్ నగదు అందజేత

ప్రజాశక్తి-గంపలగూడెం: మండలంలోని గుళ్లపూడి పిఎసిఎస్‌లో సభ్యురాలు అయిన పంది వెంకట నరసింహ ఇటీవల మతి చెందడంతో ఇన్సూరెన్స్ మంజూరైనట్లు పిఎసిఎస్ చైర్మన్ పోట్రు శశాంక్ తెలిపారు. లింగాల గ్రామానికి చెందిన బాదిత కుటుంబ సభ్యుడు వెంకటేశ్వరరావుకు ఈ నగదును గురువారం అందజేసినట్లు శశాంక్ వివరించారు. ఈ కార్యక్రమంలో గంపలగూడెం కో-ఆపరేటివ్ బ్యాంక్ మేనేజర్ తెనాలి శ్రీనివాసరావు, గ్రామ పెద్దలు ముత్తయ్య, సీఈవో శ్రీనివాసరావు పాల్గొన్నారు.

చీరలు పంపిణీ

ప్రజాశక్తి-తిరువూరు: తిరువూరు 16వ వార్డు తంగెళ్ళబీడు కాలనీలో రంజాన్ పండుగను పురస్కరించుకుని వితంతువులకు, వద్దులకు తహాశీల్దార్ సురేష్ బాబు గురువారం చీరలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా తహాశీల్దార్ మాట్లాడుతూ పవిత్ర మైన రంజాన్ పండుగ రోజున పేద ముస్లింలు నూతన వస్త్రాలు లేక ఇబ్బంది పడకూడదని వారికి చీరలు పంపిణీ చేయటం చాలా ఆనందంగా ఉందన్నారు.

గడపగడపకూ సంక్షేమం : ఉదయభాను

ప్రజాశక్తి-వత్సవాయి: వైసిపి పాలనలో గడపగడపకూ సంక్షేమ పథకాలు అందజేసినట్లు ప్రభుత్వ విప్ సామినేని ఉదయభాను పేర్కొన్నారు. గురువారం చిట్యాల గ్రామంలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఉదయభాను మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ చరిత్రలో ఇంతవరకు ఏ ప్రభుత్వం అమలు చెయ్యని విధంగా సంక్షేమ పథకాలను అమలు చేస్తున్న సిఎం జగన్‌మోహన్‌రెడ్డి అని అన్నారు. వైసిపి ప్రభుత్వానికి ప్రజల్లో వస్తున్న మంచి పేరును చూసి

తట్టుకోలేక టిడిపి పచ్చ మీడియాను అడ్డుపెట్టుకొని దుష్ప్రచారం చేస్తుందని విమర్శించారు. ఈ కార్యక్రమంలో మారెళ్ళ అమ్మిరెడ్డి, సత్యనారాయణరెడ్డి చారిటబుల్ ట్రస్ట్ చిట్యాల వ్యవస్థాపకులు మారెళ్ళ పుల్లారెడ్డి, గ్రామసర్పంచ్ జాల పెద్దకోటేశ్వరరావు, ఎంపీటీసీ కొమ్మిరి చిన్నమ్మ, వుట్లా నాగేశ్వరరావు, మండవ శ్రీనివాస్, వేల్పుల రవికుమార్, మదల వీరయ్యచౌదరి, పెనుగంచిప్రోలు గ్రామ సర్పంచ్ వేల్పుల పద్మకుమారి తదితరులు పాల్గొన్నారు.

ఇఫ్తార్ విందు

ప్రజాశక్తి-తిరువూరు: టిడిపి తిరువూరు పట్టణ తెలుగు యువత ఆధ్వర్యంలో ముస్లిం సోదరులకు గురువారం రాత్రి ఇఫ్తార్ విందు ఇచ్చారు. మాజీ ఎమ్మెల్యే నలగట్ల స్వామిదాస్ ఇఫ్తార్ విందును ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు బొమ్మసాని మహేష్, షేక్.అబ్దుల్ హుస్సేన్, మారేపల్లి వంశీ, తుమ్మలపల్లి శ్రీను, షేక్ సలాం, డాక్టర్ జయసింహ, ప్రసాద్, బోయపాటి రామకృష్ణ పాల్గొన్నారు.

పాలిటెక్నిక్ కోర్సులతో మంచి భవిష్యత్తు

- ఎంఎల్‌సి కె.ఎస్.లక్ష్మణరావు
- ఎస్ఎఫ్ఐ పాలిటెక్నిక్ ఉచిత శిక్షణా తరగతులు ప్రారంభం

ప్రజాశక్తి-ఎడ్యుకేషన్: పాలిటెక్నిక్ కోర్సులు చేసిన వారికి మంచి భవిష్యత్తు ఉందని, ప్రభుత్వం నిర్వహించే పాలిసెట్‌లో మంచి ర్యాంకు సాధించి ఉన్నత కోర్సులు చదవాలని శాసన మండలి సభ్యులు కె.యస్.లక్ష్మణరావు అన్నారు. నగరంలోని ఎస్ఆర్ఆర్ అండ్ సివిఆర్ ప్రభుత్వ కళాశాలలో ఎస్ఎఫ్ఐ ఎన్‌టిఆర్ జిల్లా ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఉచిత పాలిటెక్నిక్ శిక్షణా తరగతులను ఆయన గురువారం ప్రారంభించారు. అనంతరం మాట్లాడుతూ పాలిటెక్నిక్ కోర్సులు చేసిన వారికి చక్కటి ఉద్యోగ అవకాశాలు ఉన్నాయని తెలిపారు. టెన్త్ పరీక్షలు రాసిన ప్రతి విద్యార్థి ప్రభుత్వ నిర్వహించే పాలిటెక్నిక్ ప్రవేశ పరీక్ష పాలిసెట్‌లో మంచి ర్యాంకు సాధించడం ద్వారా పాలిటెక్నిక్ కోర్సుల్లో ప్రవేశం పొందవచ్చని తెలిపారు. అయితే పాలిసెట్ ప్రవేశ పరీక్షకు హాజరయ్యే విద్యార్థుల కోసం ఎస్ఎఫ్ఐ ఉచితంగా శిక్షణ అందిస్తుందని ప్రతి విద్యార్థి తప్పకుండా సద్వినియోగం చేసుకోవాలన్నారు. పేద విద్యార్థులను దృష్టిలో ఉంచుకుని శిక్షణకు వేలాది రూపాయలు కట్టలేని వారిని గుర్తించి ఎస్ఎఫ్ఐ నిపుణులైన అధ్యాపకుల పర్యవేక్షణలో తరగతులను నిర్వహిస్తుందని ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐని అభినందించారు. ప్రస్తుత పోటీ ప్రపంచంలో చదువు చాలా కీలకంగా ఉందని, బాగా చదివితే ఉన్నత శిఖరాలను అధిరోహించవచ్చని తెలిపారు. ఇంజనీరింగ్, డిప్లమా, ఐఐఐటి, ఎపిఆర్‌జెసి లాంటి విద్యా సంస్థలలో చదివితే ఉద్యోగాలు ఖచ్చితంగా వస్తాయన్నారు. ఎస్ఆర్ఆర్ అండ్ సివిఆర్ ప్రభుత్వ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ భాగ్యలక్ష్మి మాట్లాడుతూ ఎస్ఎఫ్ఐ విద్యా రంగ సమస్యలను పరిష్కరించడంతో పాటు పేద విద్యార్థుల కోసం ఇటువంటి ఉచిత శిక్షణ తరగతులను నిర్వహించడం అభినందనీయమని తెలిపారు. ప్రతిఒక్కరూ ఈశిక్షణా తరగతులను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఎస్ఎఫ్ఐ ఎన్‌టిఆర్ జిల్లా అధ్యక్షులు ఎం.సోమేశ్వరరావు మాట్లాడుతూ ఎస్ఎఫ్ఐ ప్రతి ఏటా పాలిటెక్నిక్‌లో ఉచిత శిక్షణా తరగతులను నిర్వహిస్తుందన్నారు. శిక్షణా తరగతులను ఎస్ఆర్ఆర్ ప్రభుత్వ కళాశాలలో నిర్వహిస్తున్నామని విద్యార్థులు హాజరుకావాలని కోరారు. ప్రభుత్వం నిర్వహించే పరీక్షకు ఈ క్లాసులు ఎంతగానో ఉపయోగపడతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ సెంట్రల్ సిటీ నాయకులు మన్మథ, రాజ్‌కుమార్, షైనీ, కుమారస్వామి, భార్గవ్ తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఎమ్మెల్సీ లక్ష్మణరావు

పౌర సరఫరాల శాఖ జిల్లా మేనేజర్‌గా వెంకటేశ్వర్లు

ప్రజాశక్తి-విజయవాడ: ఎన్‌టిఆర్ జిల్లా పౌర సరఫరాల జిల్లా మేనేజర్‌గా నియమితులైన గొల్ల వెంకటేశ్వర్లు గురువారం పదవీ భాధ్యతలు చేపట్టి జిల్లా కలెక్టర్ ఎస్ డిల్లీరావు, జాయింట్ కలెక్టర్ డాక్టర్ పి.సంపత్‌కుమార్‌లను కలెక్టర్ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. నెల్లూరు జిల్లా నెల్లూరు మండల తహాశీల్దార్‌గా పదవీభాధ్యతలను నిర్వహిస్తున్న గొల్ల వెంకటేశ్వర్లకు డిప్యూటీ కలెక్టర్ హోదాను కల్పించి ఎన్‌టిఆర్ జిల్లా పౌరసరఫరాల జిల్లా మేనేజర్‌గా నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు ఆయన పౌర సరఫరాల జిల్లా మేనేజర్‌గా గురువారం పదవీ బాధ్యతలు స్వీకరించారు. రానున్న రబీ సీజన్‌లో రైతుల నుండి ధాన్యం సేకరణ, గిట్టుబాటు ధరలు కల్పించేందుకు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ డిల్లీరావు సూచించారు.

సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి : ఎంఎల్ఎ

ప్రజాశక్తి-కంచికచర్ల: వైసిపి ప్రభుత్వంలో అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని నందిగామ ఎమ్మెల్యే డాక్టర్ మొండితోక జగన్మోహన్‌రావు అన్నారు. గని ఆత్కూరు గ్రామంలో గురువారం జగనన్న నువ్వే మా నమ్మకం కార్యక్రమంలో భాగంగా సచివాలయ కన్వీనర్లు, గృహ సారధులు, వాలంటీర్లతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ కన్వీనర్ పాటిబండ్ల హరి జగన్నాధరావు, కో ఆప్షన్ సభ్యులు ఖాజా బాషా, మండల సచివాలయాల కన్వీనర్ చింతా రవీంద్ర, మార్తా శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

ఈదుల్ ఫితర్ నమాజ్ పోస్టర్ ఆవిష్కరణ

ప్రజాశక్తి-విజయవాడ అర్బన్: రంజాన్ పండుగ సందర్భంగా ముస్లిం ఈద్గా కమిటీ ఆధ్వర్యంలో నగరంలోని ఇందిరాగాంధీ మునిసిపల్ కార్పొరేషన్ స్టేడియంలో ఈదుల్ ఫితర్ నమాజ్ నిర్వహిస్తున్నట్లు కమిటీ అధ్యక్ష, ప్రదాన కార్యదర్శిలు డాక్టర్ కాలేషావలి, షేక్ మునీర్ అహ్మద్ తెలిపారు. ఈ సందర్భంగా గురువారం ఉదయం నగరంలోని ఇందిరాగాంధీ మునిసిపల్ స్టేడియంలో ఈదుల్ ఫితర్ నమాజ్‌కు సంబంధించిన పోస్టర్ ఆవిష్కరించారు. అనంతరం వారు మాట్లాడుతూ ప్రతి సంవత్సరం లాగానే ఈసంవత్సరం కూడా నమాజ్ ఏర్పాట్లు శరవేగంగా జరుగుతున్నాయని తెలిపారు. ఈద్ సందేశం ఉదయం 7.15 గంటలకు, ప్రారంభమవుతుందని, నమాజ్ ఉదయం 8 గంటలకు జరుగుతుందన్నారు. వజూ కొరకు పరిశుభ్రమైన నీరు అందుబాటులో ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో ముస్లిం ఈద్గా కమిటీ కోశాధికారి ఎం.డి.అన్వర్ పాష, ఉప కోశాధికారి ఎం.డి.ఇర్ఫాన్, మౌలానా మఖ్బూల్ అహ్మద్ నద్వి పాల్గొన్నారు.

సహకార సంఘాలకు టిడిఎస్ రద్దు చేయాలి

ప్రజాశక్తి-విజయవాడ అర్బన్: సహకార సంఘాలకు టీడీఎస్ రద్దు చేయాలని కో ఆపరేటివ్ సొసైటీ రిజిస్ట్రార్ బాబు.ఎకు కెడీసీసీ బ్యాంకు చైర్మన్ తన్నీరు నాగేశ్వరరావు వినతిపత్రం అందజేశారు. నగరంలోని అప్కోబ్ సంస్థ కార్యాలయంలో జరిగిన సమావేశంలో పాల్గొన్న బాబుకు ఆయన వినతిపత్రం అందజేశారు. అనంతరం తన్నీరు నాగేశ్వరరావు మాట్లాడుతూ సహకార సంఘాల మనుగడ ప్రశ్నార్థకంగా మారే విధంగా కేంద్ర ప్రభుత్వం ఒక కోటికి మించి నగదు లావాదేవీలు జరిపిన సహకార సంఘాలపై 2 శాతం టీడీఎస్ వసూలు చేయాలని నిబంధన విధించిందన్నారు. సహకార సంఘాల వ్యాపారం కోసం డీసీసీబీ వద్ద 1.8 శాతం మార్జిన్ ఇంటరెస్ట్‌తో వ్యాపారం చేసే సహకార సంఘాలు ఇప్పటికే గత రెండు సంవత్సరాలుగా ప్రొక్యూర్‌మెంట్ కమీషన్ సంఘాలకు జమకాలేదన్నారు. ఇప్పుడు ఈ రెండు శాతం టీడీఎస్ వలన రాష్ట్ర వ్యాప్తంగా సంఘాలు అన్ని నష్టాలలోకి వెళ్లే ప్రమాదం ఉందన్నారు. కాబట్టి రాష్ట్ర ప్రభుత్వం ఈవిషయాన్ని కేంద్ర ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి సహకార సంఘాలకు జిఎస్‌టి నుండి మినహాయింపు ఇచ్చే విధంగా కృషి చేయాలన్నారు. ఈవిషయమై గతంలో రాష్ట్ర సహకార శాఖా మంత్రి కాకాని గోవర్ధన్ రెడ్డిని కూడా కలసి వినతిపత్రం అందించగా సానుకూలంగా స్పందించారని తెలిపారు. ఈకార్యక్రమంలో ఆప్కోబ్ చైర్మన్ ఝాన్సీరాణి, ఎండీ ఆర్.శ్రీనాథరెడ్డి, విశాఖపట్నం డీసీసీబీ చైర్మన్ అనిత పాల్గొన్నారు.

సోనీ ఎక్స్80ఎల్ టివి సిరీస్ విడుదల

ప్రజాశక్తి-విజయవాడ అర్బన్: సోనీ నుండి నూతనంగా బ్రావియా ఎక్స్ 80 ఎల్ టీవీని విడుదల చేసినట్లు సోనీ సెంటర్ ప్రతినిధి కె.రామకృష్ణ ఒక ప్రకటనలో తెలిపారు. ఈటివిలో ఎక్స్14కె హెచ్‌డిఆర్ పిక్చర్ ప్రాసెసర్‌తో అసాధారణ చిత్ర నాణ్యతను పొందవచ్చని తెలిపారు. సోనీ యొక్క నూతన టీవీ సిరీస్ 215 సెంటీ మీటర్లు, సోనీ ఎక్స్80 ఎల్ సిరీస్‌లో కూడా లభ్యమవుతుందని తెలిపారు. ఈటీవీ అత్యుత్తమ డెప్త్, టెక్చర్స్, మరింత వాస్తవికతతో కూడిన చిత్రాలను పునరుత్పత్తి చేస్తుందన్నారు. ఈ మోడల్స్ ఏప్రియల్ 19 నుండి అన్ని సోనీ సెంటర్లలోనూ, ప్రధాన ఎలక్ట్రానిక్ స్టోర్లలోనూ లభ్యమవుతుందని తెలిపారు.

24 నుండి 'రాధకు నీవేరా ప్రాణం' సీరియల్

ప్రజాశక్తి-విజయవాడ అర్బన్

తెలుగు ప్రేక్షకులకు వినోదం అందించడంలో అగ్రగామిగా ఉన్న జీ తెలుగు ఛానల్‌లో ఈ నెల 24వ తేదీ నుండి 'రాధకు నీవేరా ప్రాణం' సీనియల్ ప్రారంభం కానుందని సీనియల్ హీరో పరిటాల నిరుపమ్ అన్నారు. బెంజిసర్కిల్ వద్ద గల క్యాపిటల్ సినిమాస్‌లో పరిటాల ఫ్యాన్స్ ఆధ్వర్యంలో ఇష్టాగోష్టి కార్యక్రమం గురువారం ఉదయం నిర్వహించారు. ఈసందర్భంగా నిరుపమ్ మాట్లాడుతూ ఈ సీరియల్‌లో పోలీసు అధికారి పాత్రలో తాను నటించినట్లు తెలిపారు. రెండు విభిన్న హృదయాల మధ్య సాగే సరికొత్త ప్రేమ కథాంశంతో రాధకు నీవేరా ప్రాణం కథ రూపొందిందని తెలిపారు. ఈనెల 24వ తేదీ నుండి ప్రతి సోమవారం నుండి శనివారం వరకు రాత్రి 7.30 గంటలకు జీ తెలుగులో ప్రారంభం కానుందని తెలిపారు. ప్రేక్షకులకు ఎప్పటికపుడు కొత్త దనంతో వినోదంతో పాటు ఉల్లాసాన్ని అందించే సీరియల్స్‌లో నటిస్తున్నానని తెలిపారు. ఈసీరియల్ ప్రతి ఒక్కరికీ నచ్చుతుందని తెలిపారు.

ప్రజాశక్తి
ప్రతి అక్షరం... ప్రజల పక్షం

పుట్టినరోజు, వివాహ వేడుక, పదవీ విరమణ, జయంతి, వర్ధంతి, శ్రద్ధాంజలి మరియు లీగల్ మొదలగు అన్నిరకాల ప్రకటనలకై...

మీ బంధు మిత్రులకు తక్కువ సమయంలో సమాచారం తెలపాలంటే తక్కువ ఖర్చుతో ప్రకటనలకై మీ సమీపంలోని ప్రజాశక్తి కార్యాలయంలో గానీ లేదా క్రింది నెంబర్‌కు గానీ సంప్రదించగలరు.
సెల్ నెం: 94900 99530, 94900 99218

విజ్ఞప్తి
స్థానిక వార్తలతో పాటు, జాతీయ, అంతర్జాతీయ వార్తలు, విశ్లేషణల సమాహారం... ప్రజాశక్తి. చందా దారులుగా చేరండి.
94900 99218, 9490099530 నెంబర్లను సంప్రదించండి.